



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శుక్రవారం 16-5-2025 పేజీలు: 13


## జూలై 5న జాతీయ లోక్ అదాలత్

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు



**విశాఖపట్నం, మే 15, మేజర్ న్యూస్:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలోని అన్ని న్యాయ స్థానాల్లో జులై 5వ తేదీన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరుగుతుందని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. న్యాయ స్థానాల్లో ఉన్న పెండింగ్ కేసులు, సివిల్, చెక్ బౌన్స్, బ్యాంకింగ్, మోటార్ ప్రమాదాల నష్ట పరిహారాల కేసులు, సెక్షన్ 138 నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టం కేసులు, బ్యాంకు, మనీ రికవరీ కేసులు, ల్యాండ్ అక్విజిషన్ కేసులు, కార్మిక, కుటుంబ తగాదాలు (విడాకులు కేసులు కాకుండా), పారిశ్రామిక వివాదాలు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, న్యాయ సేవా సదన్, విశాఖపట్నంలో లేదా 0891 - 2560414, 2575046 ఫోన్ నెంబర్లలో, vskpdlsa@yahoo.com, dlsa.vsp@ gmail.com, మండల న్యాయ సేవా సంఘాలు (భీమిలి, గాజువాక, అనకాపల్లి, నర్సీపట్నం, ఎలమంచిలి, చోడవరం, మాడుగుల, అరకు, చింతపల్లి, పాడేరు)లో సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## విశాఖలో యోగా వేడుకలకు హాజరుకానున్న ప్రధాని మోదీ




**(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో చీఫ్)**

వచ్చేనెల 21వ తేదీన విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరగనున్నాయి. ఈవేడుకులకుప్రధాన మంత్రి నరేంద్ర మోడి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అందుకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై సిఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సంబంధిత శాఖల అధికారులతో ప్రాథమికంగా సమీక్ష నిర్వహించారు. ప్రధానమంత్రి మోడి సూచనలతో 2014 డిసెంబరులో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించగా 2015 జూన్ 21వ తేదీన మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రధాని మోడి చేతుల మీదుగా ప్రారంభించారు. ఒకే వేదికపై 35,985 మంది యోగాసనాలు చేసి రెండు గిన్నిస్ రికార్డులు సాధించారు.ఇప్పటి వరకు 10 అంతర్జాతీయ యోగా దినోత్సవాలు నిర్వహించుకోవడమైంది.మే 2న ప్రధాని అమరావతికి వచ్చినపుడు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విశాఖపట్నంలో నిర్వహించాలని ఆ వేడుకలకు తాను హాజరవుతానని సభా వేదిక నుండి ప్రకటించారు. దీన్ని పురస్కరించుకొని విశాఖలో వచ్చే నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ గురువారం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వేడుకల నిర్వహణ, మైదానాల గుర్తింపు, మౌలిక వసతుల కల్పన, టీవీ స్క్రీన్ల ఏర్పాటు, రవాణా, తాగునీటి సదుపాయంతో పాటు ఇతర ఏర్పాట్లు గురించి కలెక్టరేట్ మీటింగు హాలులో వివిధ స్థాయిల అధికారులతో ఆయన సమీక్షించారు. జూన్ 21వ తేదీ ఉదయం 6.00 నుంచి 8.00 గంటల మధ్యలో సుమారు 45 నిమిషాలు పాటు కార్యక్రమం జరగనుందని, జిల్లా వ్యాప్తంగా గుర్తించిన ప్రాంతాల్లో పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, యోగా అభ్యాసకులు, ఉద్యోగులు, సాధారణ పౌరులు, డిఫెన్స్ స్టాఫ్, ఎన్.ఎస్.ఎస్., ఎన్.సి.సి., క్రీడాకారులు, ఇతర సంస్థల కార్యకర్తలు తదితరులు సుమారు 2.5 లక్షల మంది భాగస్వామ్యమయ్యేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 24 చదరపు అడుగులకు ఒకరు చొప్పున కూర్చునే విధంగా ఏర్పాట్లు చేయాలని, నోడల్ అధికారులు కీలకంగా వ్యవహరించాలని (తరువాయి 2వ పేజీలో)

### అభివృద్ధి పనులను పర్యవేక్షించిన

## వీఎంఆర్డీఏ కమిషనర్ విశ్వనాథన్



**విశాఖపట్నం, మే 15, మేజర్ న్యూస్:** క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా మెట్రోపాలిటన్ కమీషనర్ విశ్వనాథన్ గురువారం పెదగంట్యాడ వద్ద రహదారి డివైడర్లో చేపడుతున్న క్రీడా సంబంధిత అభివృద్ధి పనులను జిల్లా స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ అధికారిణితో కలిసి పరిశీలించి అక్కడ ఏయే క్రీడా సంబంధిత కోర్టులు నిర్మాణం చేపట్టాలో చర్చించారు. ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో జరుగుతున్న పనులను సాంకేతిక విభాగపు అధికారులతో కలిసి పరిశీలించి నెల రోజుల్లో అన్ని పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అనకాపల్లి జిల్లా కోడూరు నంగినారపాడు, కుంచంగి చేపడుతున్న బీటీ రహదారులు, సిసి కాలువల నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకుని త్వరితగతిన పనులన్నీ పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా తుంపాల కన్వెన్షన్ సెంటర్ తో పాటు రావు గోపాలరావు ఆడిటోరియంలో చేపడుతున్న జోనల్ ఆఫీస్ నిర్మాణాపనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కోడూరులో నాలుగు లేఅవుట్లో జరుగుతున్న మాస్టర్ ప్లాన్ రహదారి పనుల్లో జాప్యానికి కారణాలు తెలుసుకుని స్థానిక రైతులతో మాట్లాడుతూ అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించవద్దని చెప్పారు. ఈ పర్యటనలో పర్యవేక్షక ఇంజినీర్ భవానీ శంకర్, కార్యనిర్వహక ఇంజినీర్లు ఎస్ వీ ఎస్ ఎన్ రాజు, రామరాజు, రాంబాబు ఉప కార్య నిర్వాహక ఇంజనీర్లు, సహాయక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న

## మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్



**నరసన్నపేట మే 15 మేజర్ న్యూస్ :** నరసన్నపేట పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న మాజీ ఉపముఖ్యమంత్రి వర్యులు ధర్మాన కృష్ణదాస్. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి సాయి కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి గజవాహన సేవలో పాల్గొని రథాన్ని ముందుకు లాగిన మాజీ ఉపముఖ్యమంత్రి. ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్తలు పొట్నూరు వీరభద్ర స్వామి, పొట్నూరు కృష్ణ ప్రసాద్, వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు, చంద్రభూషణ గుప్తా, చింతు రామారావు, బంకుపల్లి లోకనాథ్ శర్మ మండల వైసిపి నాయకులు వార్డు సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాపులకు అండగా కూటమి ప్రభుత్వం

### వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్




**విశాఖపట్నం, మే 15, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కాపులకు ఎల్లవేళల అండగా ఉంటుందని వి ఎం ఆర్ డి ఎ ఛైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ గారు ఒక ప్రకటన లో తెలిపారు. నగరంలో కాపు సామాజిక వర్గం కోసం కాపు భవనం నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరు కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. గతంలో టీడీపీ హయంలో కాపు భవనం కోసం ఎకరా భూమి కేటాయిస్తే, వైఎస్ఆర్సీపీ హయాంలో అది 50 సెంట్ల కు కుదించారని పేర్కొన్నారు. భవన నిర్మాణానికి ఎలాంటి నిధులు విడుదల చేయకుండా ఎన్నికల సమయంలో నాటి వైఎస్ఆర్సీపీ నేతలు హడావుడిగా భూమి పూజ చేసి వదిలేశారని విమర్శించారు. గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం కాపులకు చేసింది ఏమి లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం హయంలోనే కాపు భవనం నిర్మాణం తథ్యమని పేర్కొన్నారు.

## విజయవాడ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న మేయర్



**విశాఖపట్నం, మే 15, మేజర్ న్యూస్:** విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులు విశాఖ నగర ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆయన ఏపీ యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ తో కలిసి విజయవాడ లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ శ్రీ దుర్గమ్మ తల్లి ఆశీస్సులు విశాఖ నగర ప్రజల పై ఉండాలని విశాఖ నగర ప్రజల శ్రేయస్సు, శాంతి అభివృద్ధి కొరకు మరియు నగరాభివృద్ధి వేగవంతంగా జరిగేలా దుర్గమ్మ ను వేడుకున్నట్లు తెలిపారు. శ్రీ దుర్గమ్మ వారి దర్శనానంతరం వేదపండితుల నుండి ఆశీర్వచనం పొంది ఆలయ అధికారుల నుండి తీర్థ ప్రసాదాలను మేయరు స్వీకరించారు.

## వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్ పునః పరిశీలనకు సహకరించండి: కమిషనర్ విశ్వనాథన్




**విశాఖపట్నం, మే 15, మేజర్ న్యూస్:** వి.ఎం.ఆర్.డి.ఎమాస్టర్ ప్లాన్ జీ ఓ 136 ద్వారా 2021లో ఆమోదించారు ఈ మాస్టర్ ప్లాన్ ను , పునః పరిశీలించుటకు ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారిచేసింది వి.ఎం.ఆర్.డి.ఎపరిధిలోనున్న ప్రజలు, భాగస్వాములు, సంబంధిత ప్రభుత్వ శాఖలు వద్ద నుండి అభ్యంతరములు /సలహాలు స్వీకరించుటకు ఈ నెల 19న ప్రకటన జారీ చేయనున్నట్టు కమిషనర్ తెలిపారు . వి.ఎం.ఆర్.డి.ఎపరిధిలోనున్న ప్రజలు, సంబంధిత ప్రభుత్వ శాఖలు , సదరు మాస్టర్ ప్లాన్ -2041 ను పరిశీలించి తమయొక్క సలహాలు / అభ్యంతరములు ఈ నెల 22నుంచి జూన్ 21 లోపు స్వయముగా , తపాలా ద్వారా గాని లేదా ఈ కార్యాలయం ప్రత్యేకముగా తయారు చేసిన వెబ్ - అప్లికేషను ద్వారా గాని సమర్పించుటకు అవకాశము కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్ధము ఒక వెబ్-అప్లికేషనును అందుబాటులోకి తెస్తున్నట్టు చెప్పారు. ప్రజలందరు ఈ సౌకర్యమును తమ మొబైల్ ఫోన్ ద్వారా ఉపయోగించు కొనవచ్చునన్నారు. కావున సదరు ఈ అవకాశాన్ని ప్రజలు, ప్రభుత్వ శాఖలు మరియు సంబంధిత వ్యక్తులు వినియోగించుకొని మాస్టర్ ప్లాన్ -2041 పునః పరిశీలన కార్యక్రమము అత్యంత పారదర్శకంగా పూర్తి చేయుటకు సహకరించాలని కోరారు.

## నేడు పశ్చిమ నియోజకవర్గం పునః రూపకల్పన ప్రతిపాదనలకై సమావేశం

**విశాఖపట్నం, మే 15, మేజర్ న్యూస్:** విశాఖపట్నం మే 15: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ లో ఉన్న ఎనిమిది జోన్ల పరిధిలో పరిపాలనా సౌలభ్యం నేపథ్యంలో పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పునః రూపకల్పన చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయుటకు 16వ తేదీన సమావేశం నిర్వహించబడునని 5వ జోన్ జోనల్ కమిషనర్ బి.రాము గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం పరిధి పునః రూపకల్పనకై జ్ఞానపురం జోన్-5 కార్యాలయం లోని సమావేశ మందిరము నందు తేది 16.05.2025 (శుక్రవారం) ఉ.గం.11.00 గంటలకు 5వ జోనుకు సంబంధించి ప్రజా ప్రతినిధులు, నివాసిత సంక్షేమ సంఘాల ప్రతినిధులు, వివిధ రంగాలలో అనుభవజ్ఞులైన పౌరుల సూచనలు, సలహాలను స్వీకరించుటకై సమావేశాన్ని ఏర్పాటు చేయడమైనదని ఆయన తెలిపారు.

(మొదటి పేజీ తరువాయి)

## హాజరుకానున్న ప్రధాని మోదీ

కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ప్రతి చోటా 3 నుంచి 4 వేల మంది యోగాసనాలు వేసేలా అనువైన మైదానాలను గుర్తించాలని, ఈ నెల 17వ తేదీ సాయంత్రం లోగా సంబంధిత నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ప్రతి ఒక్కరినీ వేదిక వద్దకు పంపించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

### ప్రధాన వేదిక ఆర్కే బీచ్ లేదా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల

జాతీయ, రాష్ట్ర స్థాయి ప్రముఖులు స్థానిక ఆర్కే బీచ్ రోడ్ లేదా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరిగే ప్రధాన వేడుకలో భాగస్వామ్యం అవుతారని, దానికి సంబంధించిన ఏర్పాట్లు పక్కాగా చేయాలని నిర్దేశించారు. ఆర్కే బీచ్ వద్ద ఒకవేళ వర్షం పడినట్లయితే సమీపంలోని ఏయూ కన్వెన్షన్ హాలు ప్రత్యామ్నాయ వేదికగా, ఇంజనీరింగ్ కళాశాల వద్ద వర్షం పడినట్లయితే మద్దిలపాలెం కాకతీయ ఫంక్షన్ హాలు లేదా స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంను ప్రత్నామ్యాయం వేదికగా గుర్తించి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలోని గుర్తించిన ప్రాంతాల్లో పార్కింగ్, తాగునీటి వసతి, విద్యుత్ సదుపాయం ఉండేలా చూసుకోవాలని, అందరూ వీక్షించేందుకు అనుగుణంగా టీవీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, డీసీపీ మేరీ ప్రశాంతి, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఏడీసీపీ రాజ్ కమల్, ప్రత్యేకాధికారులు సత్తిబాబు, సుధాసాగర్, శేషశైలజ, మధుసూదన్ రావు, డీఈవో, ఆర్.ఐ.వో, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు, తహశీల్లార్లు, జోనల్ కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్య సేవలు మెరుగు పర్చాలి: డీఎంహెచ్వో



**పార్వతీపురం,మే15, సూర్య మేజర్ న్యూస్ :** పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలను మెరుగు పర్చాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు ఆదేశించారు. యుపిహెచ్సి వైద్యాధికారులు,వైద్య సిబ్బందితో గురువారం ఆరోగ్య కార్యాలయంలో సమీక్ష జరిపారు.ఆసుపత్రుల్లో, క్షేత్ర స్థాయి సేవలపై నెల వారీ నివేదికలను పరిశీలించారు.ఆరోగ్య కేంద్రాల్లో ఓపి వివరాలు,ల్యాబ్ పరీక్షలు,మందులు,ఈహెచ్ఆర్ నమోదు పై సమీక్షించారు.ఆరోగ్య వివరాలు అభా(%ూదీనాూ%)ఐడి తో అనుసంధానం అయి ఉండాలన్నారు.వీటి ఆవశ్యకతపై ప్రజలకు తెలియజేయాలన్నారు.జాతీయ నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు.రోగులు ఆసుపత్రికి వచ్చి తిరిగి వెళ్ళే వరకు తగు దిశా నిర్దేశం చేస్తూ సంతృప్తికరమైన వైద్య సేవలందించాలన్నారు.జన ఆరోగ్య సమితి,పట్టణ ఆరోగ్య పారిశుధ్య పోషణ కమిటీ సమావేశాలను ప్రతీ నెలా నిర్వహించి వ్యాధులు ప్రబలకుండా,ప్రజారోగ్యం మెరుగు పడేందుకు కార్యాచరణ చేయాలన్నారు.అలాగే ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల నిర్వహణపై ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు.అన్ని ఆరోగ్య కార్యక్రమాలను ప్రణాళికా బద్ధంగా అమలు చేయాలన్నారు.మొదటి త్రైమాసికంలోపే గర్భిణీ నమోదు,నిర్దేశించిన సమయానికి ఆరోగ్య తనిఖీలు,టిడి టీకాలు,ఐరన్ మాత్రలు మొదలగు సేవలందించి ఆన్లైన్ నమోదు తప్పనిసరి అన్నారు.షెడ్యూల్ ప్రకారం పిల్లలకు టీకాలు పూర్తి చేసి యువిన్,ఆర్సిహెచ్ నమోదు శత శాతం ఉండాలని ఆదేశించారు.దోమల ప్రభావిత ప్రదేశాలను విసిహెచ్ యాప్ లో అప్లోడ్ చేసి వార్డు సెక్రటరీ,సిబ్బంది సమన్వయంతో నివారణ చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఐఓ నారాయణరావు,జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్మోహనరావు,డా పిఎల్.రఘు కుమార్,డిపిఓ లీలారాణి,వైద్యాధికారులు డా.రవిచంద్ర, డా.గణేష్, డా.చాంద్,కార్యాలయ ఏఓ సాల్మన్ రాజ్,సిసి శ్రీనివాసరావు,ఏఎన్ఎమ్ లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 75 శాతం ఎఫ్ఆర్ఎస్ ఉంటేనే ఉచిత కుట్టు మిషన్



**గరుగుబిల్లి, మే 15, మేజర్ న్యూస్:** శ్రీ టెక్నాలజీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కార్య క్రమానికి సంబంధించి 75 శాతం ఎఫ్ ఆర్ ఎస్ దాటి ఉంటేనే కుట్టు మిషన్లు ఇవ్వడం జరుగుతుందని పార్వతిపురం మన్యం జిల్లా బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్ గడ్డెమ్మ వెల్లడించారు.మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శ్రీ టెక్నాలజీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమమును గురువారం పరిశీ లించారు.ఈసందర్భంగా కుట్టు శిక్షణ నేర్చుకుంటున్న మహిళలకు పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బీసీ కార్పొరేషన్ ఈడి గడ్డెమ్మ మాట్లాడుతూ ప్రస్తుతం టైలరింగ్ ను నేర్చుకుంటున్న మహి ళలు విధిగా 90 రోజులు పాటు శిక్షణ తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. శిక్షణ పూర్తయిన అనంతరం టైల రింగ్ ద్వారా జీవనం సాగిస్తూ మరి కొంత మందికి టైలరింగ్ ను నేర్పిం చాలని కోరారు.పార్వతిపురం మన్యం జిల్లా పరిధిలోని ఆయా మం డలాల్లో ప్రస్తుతం ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమము కొనసాగుతుం దని తెలిపారు.ఈకార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఏ ఈ ఓ గోపి, శ్రీటెక్నా లజీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గుల్ల రాజేష్,పెద్దింటి ప్రసన్నకుమారి ఉన్నారు.

## గ్రామాల్లో అక్రమంగా మద్యం అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు



**సీతానగరం మే 15 మేజర్ న్యూస్:** గ్రామాల్లో అక్రమంగా మద్యం అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి.పద్మావతి అన్నారు ఈ మేరకు గురువారం నాడు మండలంలో నిడగల్లు గ్రామంలో గల అనధికార గొలుసు దుకాణాలలో ఆమె ఆకస్మిక తనిఖీలు చేయగా ఒక వ్యక్తి వద్ద 8 మద్యం సీసాలను . మరో వ్యక్తి వద్ద 8 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం మండలంలో పలు ప్రైవేటు మద్యం దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు ఆమె నిర్వహించారు ఈ సందర్భంగా దుకాణాల్లో రికార్డులను పరిశీలించారు అనంతరం ప్రైవేట్ మద్యం షాపుల నిర్వాహకులతో మాట్లాడుతూ ప్రభుత్వం నిదేశించిన ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని అధిక ధర అమ్మకాలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అలాగే బెల్ట్ షాపులకు ప్రోత్సహించిన మద్యం సరఫరా చేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీతానగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

## పది మద్యం సీసాలు స్వాధీనం



**బాడంగి, మే 15, మేజర్ న్యూస్:** మండలంలోని పాల్తేరు గ్రామంలో మద్యం అక్రమ రవాణా చేస్తుండగా గురువారం ఒక మహిళను ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టుకున్నారు. తన వద్ద 10 మద్యం సీసాలు ఉన్నట్లు గుర్తించి, ఆమెను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా బొబ్బిలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి. చిన్నం నాయుడు మాట్లాడుతూ, “అక్రమ మద్యం రవాణాపై మేము గట్టి నిఘా పెట్టాం. నిబంధనలకు విరుద్ధంగా మద్యం రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం” అని ఆయన తెలిపారు.




## మండల టీడీపీ అధ్యక్షుడిగా పీలా తులసీరామ్ ఎన్నిక

### – ఖాజీపాలెం నుంచి సీనియర్ నేతకు భారీ బాధ్యత




**అచ్యుతాపురం, మే 15, మేజర్‌న్యూస్:** మండలంలో ఖాజీపాలెం గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నేత శ్రీ పీలా తులసీరామ్ ను అచ్యుతాపురం మండల టీడీపీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన టీడీపీ మండల కమిటీ సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, ఎలమంచిలి నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగాఢ నాగేశ్వరరావు, పరిశీలకుడు జగన్నాధం, రాష్ట్ర కార్యదర్శులు రాజన రమేష్, ధూళి రంగనాయకులు, కర్రి సాయికృష్ణ తదితరులు పాల్గొని కొత్త అధ్యక్షుడిని అభినందించారు. పీలా తులసీరామ్‌కు రాజకీయ రంగంలో విస్తృత అనుభవం ఉంది. 1989లో రాజకీయ ప్రవేశం చేసిన ఆయన, 1992లో ఎంపీయూపీ స్కూల్ గౌరవ అధ్యక్షుడిగా పని చేశారు. 1995లో టీడీపీ నుంచి ఎంపీటీసీగా గెలిచారు. 2000 నుండి 2006 వరకు సర్పంచ్, 2006 నుంచి 2012 వరకు మళ్లీ ఎంపీటీసీగా, 2013 నుంచి 2019 వరకు సర్పంచ్‌గా సేవలందించారు. 2007 నుంచి 2010 వరకు మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా, 2015 నుంచి ఇప్పటి వరకు ఉమ్మడి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఆయన నేతృత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, కార్యకర్తల్లో ఉత్సాహం పెరుగుతుందని పార్టీ పెద్దలు భావిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో గెలుపుకు సమష్టిగా కృషి చేయాలని పీలా తులసీరామ్ మరియు పార్టీ నేతలు పిలుపునిచ్చారు.

## పిడుగు పడి 16 గొర్రెలు మేకలు మృతి



**రావికమతం, మే 15, మేజర్‌న్యూస్:** పిడుగు పడి 16 మేకలు, గొర్రెలు మృతి చెందిన దుర్ఘటన గురువారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. శెట్టి వారి కల్లాల వద్ద మేత మేస్తున్న గొర్రెలు మేకలు కు సమీపంలో సాయంత్రం పిడుగు పడింది. ఈ ప్రమాదంలో మరుపాక గ్రామం శిరా సాంబ కు సాంబకు చెందిన 3 గొర్రెలు, శిరా వెంకటరమణకు చెందిన 4, నమ్మి వెంకటస్వామికి చెందిన 5, దేవర అప్పలనాయుడు చెందిన 2 మేకలు, కెబిపి అగ్రహారం దేవర అప్పారావు కు చెందిన రెండు గొర్రెలు మృతి చెందాయి. మరో రెండు గొర్రెలు స్పృహ తప్పేయి. ఈ ప్రమాద వార్త తెలుసుకున్న చోడవరం ఎమ్మెల్యే కేఎస్ ఎన్ రాజు మూగ జీవాల కు చెందిన యజమానులను ఓదార్చారు. ప్రకృతి వైపరీత్యం వలన గొర్రెలు మేకలు మరణించి నందున సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయానికి ముఖ్యమంత్రి కార్యాలయం తో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ , రావికమతం సూపర్ ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావు, గొంప ఎంపీటీసీ గెంజి సూర్యనారాయణ , మరుపాక సూపర్ సర్పంచ్ పండురి సత్తిబాబు, కేబీపీ అగ్రహారం సర్పంచ్ ప్రసాద్ తదితరులు బాధితులను పరామర్శించారు.

## కూటమి ప్రభుత్వంలో చదువుకున్న యువతకు జాబ్ గ్యారంటీ

### : ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**అచ్యుతాపురం, మే 15, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి, నియోజవర్గం చదువుకున్న యువత ఖాళీ ఉండకుండా ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ అన్నారు....ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ఘనంగా నిర్వహించబడింది. ఆదివారం నాడు స్థానిక గురజాడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన నియోజకవర్గస్థాయి మెగా జాబ్ మేళాను ఎమ్మెల్యే సుందరపు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు..కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇచ్చిన మాట ప్రకారం అంచెలంచెలుగా జాబ్ మేళాలు నిర్వహించి యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని, నేడు 26 మెగా కంపెనీలలో సుమారు 3000 మంది యువతీ యువకులను ఎంపిక చేసి ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. కూటమి నాయకులు,కంపెనీ హెచ్ ఆర్‌లు,సిబ్బంది,నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## మోదకొండమ్మ జాతర పై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం



**వి మాడుగుల, మే 15, మేజర్‌న్యూస్:** మాడుగుల శ్రీ శ్రీ మోదకొండమ్మ జాతర జూన్ 3 తేదీన నిర్వహిస్తున్న నైపధ్యం లో గురువారం మాడుగుల పంచాయతీ అతిథి గృహంలో స్థానిక శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి సమీక్ష సమావేశం నిర్వహించారు మండల స్థాయి అధికారులు ఆలయ కమిటీ సభ్యులు కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఈ జాతర ఒక ప్రాంతానికి సంబంధించింది కాదని రాష్ట్రంలో పేరు పొందిన జాతర కాబట్టి అధికారులు అందరూ సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు ముఖ్యంగా పంచాయతీరాజ్ విద్యుత్ మంచినీటి సరఫరా పోలీసు ప్రధాన విభాగం పై వారు ప్రత్యేక దృష్టి సాధించాలని కోరారు జాతర సందర్భంగా గ్రామంలో విద్యుత్తు సరఫరా అంతరాయం లేకుండా చూడాలన్నారు అలాగే జాతర మూడు రోజులు పాటు ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా జరిగే విధంగా సంబంధించి అధికారులు చూసుకోవాలని చెప్పారు భక్తులకు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా రవాణా శాఖ అధికారులు ప్రత్యేక బస్సులు నిర్వహించాలని ఆర్టిసి వారికి సూచించారు గ్రామపంచాయతీ వారు ముందుగా గ్రామాన్ని పరిశుభ్రం చేయాలని బ్లీసింగ్ ఫినాయిల్ వంటి అందుబాటులో ఉంచుకోవాలని వారు ఇతర ప్రాంతాల నుంచి పారిశుధ్య సిబ్బంది రప్పించి ప్రత్యక్ష పారిశుధ్య కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు ఇంజనీరింగ్ అధికారులు రహదారులు మరమ్మత్తులు చేపట్టాలన్నారు వైద్య శాఖ పరంగా జాతరకు వచ్చే భక్తులకు అనారోగ్యానికి గురైతే వెంటనే సేవలు అందించే విధంగా గ్రామంలో ప్రత్యేకించి వైద్య సేవలు అందే విధంగా చూడాలన్నారు ఆలయ కమిటీ కి అందుబాటులో ఉంటూ వారిని సమన్వయ పరచు కుంటూ వారి సలహాలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే అప్పారావు ఎమ్మార్వో రమాదేవి ఎస్సై జి నారాయణరావు ఎంపీపీ తాళ్లపరెడ్డి వెంకట రాజారాం మోదకొండమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాసరావు సూర్యనారాయణ పైడినాయుడు ఇతర సభ్యులు గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి ఉపసర్పంచ్ వరహాలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అద్దెపల్లి జగ్గారావు క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్ రంజిత్ వర్మ కూటమి నాయకులు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అమరావతిలో విరాట్ విశ్వకర్మ మహా యజ్ఞానికి సన్నాహాలు

### – స్పీకర్‌ను కలిసిన విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు



**నర్సీపట్నం టౌన్, మే 15, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘానికి చెందిన పంచదాయలు, ఉద్యోగ, వ్యాపార, పురోహిత సంఘాల ప్రతినిధులు గురువారం నర్సీపట్నంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర రాజధాని అమరావతిలో అమరావతి పునర్నిర్మాణం నిరాటంకంగా సాగాలనే సత్సంకల్పంతో "విరాట్ విశ్వకర్మ మహా యజ్ఞం" అనే క్రతువును మూడు రోజులపాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించాలనే సంకల్పం గురించి స్పీకర్ కు వివరించారు. ఈ యజ్ఞం నిర్వహణకు అవసరమైన అనుమతులు, స్థలం, సమయం తదితరాలు కేటాయించేందుకు ముఖ్యమంత్రిని కలిసేందుకు అవకాశం కల్పించాలని వారు స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు వినతిపత్రం అందజేశారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు ముఖ్యమంత్రితో మాట్లాడి తగిన ఏర్పాట్లు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘ పెద్దలు వేముల కన్న ప్రసాద్, బేతాళ సన్యాసిరావు, అలుగోలు సత్యరావు, పూడి సురేష్, చిట్టూరి కృష్ణ, పెదపాటి శరత్, పాటోజు బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకం తప్పులు సవరణకు తాసిల్దార్ కు అధికారం



**రావికమతం, మే 15, మేజర్‌న్యూస్:** అన్నదాత సుఖీభవ పథకానికి లబ్ధి పొందుటకు రైతులకు చెందిన తప్పులు సవరణకు తాసిల్దార్ కు అధికారం ఇచ్చారని మండల వ్యవసాయ శాఖ అధికారిణి డి రూప తెలిపారు. తాసిల్దార్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ రెవెన్యూ సిబ్బందితో ఆమె సమావేశం అయ్యారు. అన్నదాత సుఖీభవ పథకంలో అర్హులైన రైతులు లబ్ధి పొందుటకు ఆధార్ నెంబర్ రైతు పాసుబుక్, బ్యాంకు ఖాతాకు కు లింక్ అయి ఉండాలన్నారు.. ఆధార్ నెంబర్ పాస్ బుక్ కు, లింక్ అయినది లేనిది తనిఖీ చేసుకునేందుకు రైతులను చైతన్యవంతులు చేయాలని కోరారు. మండలంలో అన్ని రైతు సేవ కార్యాలయంలో తమ సిబ్బంది రైతులకు చెందిన ఆధార్ నెంబరు, బ్యాంకు ఖాతా, పట్టాదారు పాస్ బుక్ కు లింక్ అయినది లేనిది తమ సిబ్బంది తనిఖీ చేస్తార్నారు. ఏ కారణంగా నైనా తేడాలు గుర్తించిన యెడల సంబంధిత తప్పులను తాసిల్దార్ సరిదిద్దుటకు ప్రభుత్వం అధికారం ఇచ్చిందన్నారు. ఆన్లైన్లో తప్పులు గుర్తించిన రైతులు తాసిల్దార్ ను సంప్రదించాలని ఆమె కోరారు. కౌలు రైతుల గుర్తింపుకు భూమి యజమాని అంగీ కార పత్రంతో ఆయా గ్రామాల వీఆర్వోల లాగిన్ లో ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. ఆన్లైన్లో నమోదైన రైతులకు మాత్రమే రాయితీ లు అందుతాయని దీనికోసం వీఆర్వోలు వారి పరిధిలోని కౌలు రైతులను గుర్తించాలని కోరారు. తాసిల్దార్ బి వెంకటరమణ మాట్లాడుతూ రైతులకు కౌలు రైతులకు అవసరమైన సేవలు అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఈ దిశగా వీఆర్వోలు కూడ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు

## సహజ మరణ భీమాకు రూ.2 లక్షల పరిహారం పంపిణీ



రామభద్రపురం: మేజర్ న్యూస్ సహజ మరణ భీమా పథకంలో చేరి ఆకస్మికంగా మృతి చెందిన తారాపురం గ్రామానికి చెందిన పొట్టంగి లక్ష్మి వారసులు పొట్టంగి భాస్కరరావుకు స్థానిక ఎస్బిఐ బ్రాంచ్ ఆవరణలో మేనేజర్ బెలగాం హరీంద్ర రూ. 2లక్షల భీమా పరిహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హరీంద్ర మాట్లాడుతూ పిఎం జీవన జ్యోతి భీమా పథకంలో కేవలం 436 చెల్లించి భీమా పాలసీ తీసుకున్న లక్ష్మి ఈ ఏడాది మార్చిలో మరణించగా వారి వారసులు క్లైమ్ కోసం దరఖాస్తు చేశారని పాలసీ నిబంధనలు పరిశీలించి సిఫార్సు చేయడంతో భీమా కంపెనీ విడుదల చేసిన పరిష్కార మొత్తాన్ని చెక్కు రూపంలో అందజేస్తున్నామన్నారు. ఎస్బీఐలో ఖాతా ఉన్న ప్రతీ ఒక్కరూ జీవనజ్యోతి,సురక్షా భీమా యోజన పథకాల్లో చేరాలన్నారు. ఈ రెండు పథకాలకు సంవత్సరానికి కేవలం రూ.456 మాత్రమే అవుతుందన్నారు. సహజ మరణానికి 2లక్షలు,ప్రమాద మరణానికి 4 లక్షలు వస్తాయన్నారు. అలాగే వ్యక్తిగత భీమా పథకంలో ప్రమాద భీమా కోసం 2వేలు చెల్లిస్తే 40 లక్షలు వారసులకు అందిస్తారన్నారు. తమ బ్రాంచ్ లేదా సమీప ఖాతాదారుల సేవా కేంద్రాల్లో భీమా చేసుకోవచ్చు నన్నారు. ఈ కార్యక్రమంలో తారాపురం సర్పంచ్ ప్రతినిధి బెవర సీతారాం,కలగడ ప్రసాద్,బ్యాంకు సిబ్బంది, స్థానిక సిఎస్పి పీవీ సత్యారావు పాల్గొన్నారు.

## మా భూములు హెచ్‌పిసిఎల్ పైపులైన్‌కి ఇవ్వం



**బొబ్బిలి,మే15: మేజర్ న్యూస్:** రైతు సంఘం గురువారం చింతాడ, రాముడు వలస, శివుడవలస, కోసం కొండదేవుపల్లి, కమ్మవలస, పిరిడి గ్రామాల్లో విశాఖపట్నం నుండి రాయపూర్ వరకు హెచ్ పి సి ఎల్ పైపులై ను వలన భూములు నష్టపోయిన రైతులకు కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి గోపాల్ మాట్లాడుతూ బాడంగి, బొబ్బిలి మండలాల్లో సుమారు 15 గ్రామాలు మీదుగా హెచ్పిసిఎల్ పైపులైను వేస్తున్నట్లు ఆ గ్రామాల రైతులకు నోటీసులు ఇచ్చారని అన్నారు. రైతుల భూములు పోకుండా ప్రత్యామ్నాయంగా విశాఖ నుండి రాయపూర్ వెళ్లే గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రక్కగుండ హెచ్పీసీఎల్ వారు పైప్లైన్ వేసుకోవచ్చు అలా కాకుండా పచ్చని పొలాలు మధ్య పైపులైను వేయడం సరైనది కాదని అన్నారు. బాడంగిలో ఇప్పటికే ఆయుదు డిపో పేరుతో వందల ఎకరాలు తీసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం మరల హెచ్పీసీఎల్ పైపులైన్ పేరుతో 18 మీటర్ల వెడల్పుతో భూమిని తీసుకోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. భూములు, తోటలు నష్టపోయిన రైతులకు అరకొర నష్టపరిహారం చెల్లించి భూములు తోటలు తీసుకోవడానికి చూస్తున్నారని దీనిని రైతులందరూ తీవ్రంగా వ్యతిరేకించాలని అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పి. శంకర్రావు 16 అనగా రేపు ఉదయం 10 గంటలకు విజయనగరం కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాలో తమ అభ్యంతరాన్ని తెలియజేయడానికి రైతులందరూ కదలాలని విజ్ఞప్తి చేశారు.కరపత్రం పంపిణీ కార్యక్రమంలో కమ్మ వలస రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్ రమాదేవిపై అవిశ్వాసం



**బొబ్బిలి: మే 15: మేజర్ న్యూస్:** మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గొలగాని రమాదేవి పై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదిస్తూ గురువారం జిల్లా కలెక్టర్ అంబేద్కర్ కు ఫార్మాట్ ను అందజేసిన పట్టణ టీడీపీ అధ్యక్షుడు రాంబార్కి శరత్ బాబు అందజేశారు.అయన వెంట కౌన్సిలర్లు మరిపి తిరుపతి రావు, కొర్లాపు రామారావు ఉన్నారు.

## వేసవిలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి



**బొబ్బిలి, మే15: మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో వేసవి ని దృష్టి లో పెట్టుకొని త్రాగు నీరు, శానిటేషన్ పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిడిఓ ఎం. కిరణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం బొబ్బిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు డి డి ఓ ఎం కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మండలం లోని ఆయా పంచా యతీ కార్యదర్శుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ పంచాయతీ కార్య దర్శులు 17వ తారీఖున జరగ బోవు ఎస్ఏఎస్ఏ కార్యక్రమాలు మరియు అన్ని రకాల సర్వేలు పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఈనెల 21వ తారీఖున ఐఏఎస్ అధికారులు సచివాల యలు సందర్శన పై తగు సూచ నలు జారీ చేయడమైనది. ఈ సమావేశానికి స్థానిక ఎంపీడీవో రవికుమార్ డిప్యూటీ ఎంపీడీవో భాస్కర్ రావు పాల్గొన్నారు.

## సారాలేని గ్రీన్ మండలంగా రామభద్రపురం



**రామభద్రపురం, మే 15 మేజర్ న్యూస్:** రామభద్రపురం మండలాన్ని నాటుసారా లేని గ్రీన్ మండలంగా తీర్మాణం చేశామని బొబ్బిలి ఎక్సైజ్ సీఐ చిన్నం నాయుడు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో గురు వారం ఎంపీపీ చొక్కావు లక్ష్మణ రావు ఆధ్వర్యంలో నవోదయం 2.0 సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ చిన్నం నాయుడు మాట్లాడుతూ మం డలంలో ఉన్న 22 పంచాయతీల్లో కూడా నాటుసారా లేదని, నాటుసారా రహిత పంచాయ తీలుగా తీర్మాణాలు చేశామని తెలిపారు. అలాగే ఇప్పటికీ ఇంకా ఏదైనా ఊరిలో నాటుసారా తయారు చేసినా, అమ్మకాలు చేసినా పెద్ద ఎత్తున దాడులు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే ఈ నాటుసారా వలన కలిగే అనర్ధాలను కూడా ప్రజలకు కరపత్రాల రూపంలో అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రత్నం, డిప్యూటీ తహసిల్దార్ గిరిధర్, ఎస్ఐ వెలమల ప్రసాద్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.




# పరిపాలనలో పారదర్శకత, వేగవంతమైన సేవలకు 'ఈ-ఆఫీస్'

## విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్




**విజయనగరం క్రైమ్, మే 15, మేజర్ న్యూస్:** జిల్లా పోలీసు కార్యాలయ పరిపాలనలో పారదర్శకతను, వేగవంతంమైన సేవలందించేందుకు "ఈ-ఆఫీస్" విధానాన్ని మరింత మెరుగ్గా అమలు చేసేందుకు జిల్లా పోలీసు కార్యాలయ ఉద్యోగులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై, శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - ప్రభుత్వం డిజిటలైజేషను దిశగా అడు గులు వేస్తూ, కార్యాలయ పరిపాలనలో పారదర్శకతను, వేగవంతంగా సేవలందించేందుకు "ఈ-ఆఫీసు" విధానాన్ని ప్రారంభించిందన్నారు. ఈ-ఆఫీసు విధానంతో అధికంగా పేపర్లును వినియోగించకుండా, వేగవంతంగా సేవలందించే వెసులుబాటు ఉంటుందన్నారు. ఈ వ్యవస్థ ద్వారా నోట్ ఫైళ్ళు, నిర్ణయాలు మరియు అధికారుల మధ్య సమాచార మార్పిడి పూర్తి స్థాయిలో డిజిటల్ రూపంలోనే జరుగుతుందన్నారు. "ఈ-ఆఫీసు" విధానాన్ని పరిపాలనలో వినియోగం వలన కార్యాలయ సిబ్బందికి సౌలభ్యంగా ఉండడమే కాకుండా, ఫైళ్ళకు భద్రత పెరుగుతుందన్నారు. భవిష్యత్తులో కూడా ఫైల్స్ పాడయ్యాయి, కాలిపోయాయి, చిరిగిపోయాయన్న ఇబ్బందులు ఉండవన్నారు. కావున, పోలీసు కార్యాలయ సిబ్బంది ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని, నిపుణులను అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని పోలీసు కార్యాలయ ఉద్యోగులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సూచించారు. ఈ-ఆఫీసు డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేటిక్ ఆఫీసరు ఆర్.నరేంద్ర మాట్లాడుతూ - ఈ-ఆఫీస్ వినియోగించడం ప్రారంభంలో కొద్దిగా ఇబ్బంది అనిపించినప్పటికీ, భవిష్యత్తులో ఎంత పనినైనా సులువుగా చేసుకొనే వెసులుబాటు ఉంటుందన్నారు. ప్రతీ రోజూ అర గంట సమయాన్ని ఈ-ఆఫీసు పట్ల అవగాహన కోసం వినియోగిస్తే, సులువుగా నిష్ణాతులు కావచ్చునన్నారు. ఈ-ఆఫీసు వినియోగించడం వలన పంపిన ఫైల్స్ ఎవరి వద్దన పెండింగులో ఉన్నాయన్న విషయాన్ని సులువుగా తెలుసుకోవచ్చునని డిఐఓ ఆర్.నరేంద్ర అన్నారు. ఈ-ఆఫీసు శిక్షణ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) పి.సౌమ్యలత, డిఐఓ ఆర్.నరేంద్ర, ఎఓ పి.శ్రీనివాసరావు, పర్యవేక్షకులు వెంకటలక్ష్మి, రామకృష్ణ, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, పోలీసు కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# గాలుల బీభత్సం... మామిడి పంటకు తీవ్ర నష్టం



**పూసపాటిరేగ, మే 15,మేజర్ న్యూస్:** లక్షలాది ఎకరాల్లో ఉన్న మామిడి తోటలు సరైన కాపు రాక, కాసిన మామిడి పంట గాలుల భీభత్సానికి ఉన్న కాస్త మామిడికాయలు నేల రాలడంతో రైతులను తీవ్ర నిరాశపరిచినట్లు అయింది. నెల్లిమర్ల నియోజకవర్గంలో పూసపాటి రేగ మండలం తోపాటు డెంకాడ, నెల్లిమర్ల మండలాలలో లక్షలాది ఎకరాల్లో మామిడి తోటలనే జీవనాధారంగా రైతులు ఆధారపడుతుంటారు. ఎప్పటిలాగే మామిడి తోటలు కాపులు బాగుండాలన్న ఉద్దేశంతో రైతులు తోటలకు దుక్కు దున్నించడంతోపాటు మామిడి పూతలు చిగురించే సమయంలో మంచు కు రాలకుండా రకరకాల ద్రావణాలను పిచ్చకారి చేస్తూ వచ్చారు. మామిడి తోటలకు ఇన్ని సస్యరక్షణ చర్యలు చేపట్టినప్పటికీ కాపు బాగా తగ్గిపోవడంతో రైతులను నిరాశపరిచినట్లు అయ్యింది. ఎకరాకు లక్షలాది రూపాయలు చొప్పున పెట్టుబడి పెట్టినప్పటికీ ఒకపక్క పూర్తిస్థాయిలో కాపు రాకపోగా, మరోపక్క కాచిన మామిడి తోటలకు ప్రకృతి అనుకూలించక గాలుల బీభత్సానికి పక్వానికి వచ్చిన మామిడికాయలంతా రాలిపోవడంతో రైతులు దిగులు చెందుతున్నారు.ఇక్కడ పండించే బంగిన బిల్లుతోపాటు కలెక్టర్, సూరన్ రేఖ వంటి పక్వానికి వచ్చిన కాయలు కలకత్తాకు ఎగుమతి అవుతుంటాయి. ఈసారి ఎగుమతులకు మామిడి కాపు ఆశించినంతగా లేకపోవడంతో రైతులు నిరాశ నిస్పృహలను వ్యక్తం చేస్తున్నారు. మామిడి తోటలనే ఉపాధిగా ఆధారపడి జీవిస్తున్న తమ వంటి రైతులకు మామిడి ఆశించిన కాపు రాకపోవడంతో పాటు వచ్చిన కాపుకు ప్రకృతి విలయతాండవం చేయడం వలన తీవ్రంగా నష్టపోయామంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి అప్పుల పాలైన తమ వంటి రైతులకు ప్రభుత్వం ప్రకృతి విపత్తుల కింద మామిడి రైతులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.




## ఎస్పీ ఆదేశాలతో వాహన తనిఖీలు..



**నరసన్నపేట, మే 15, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో వాహన తనిఖీలు నిర్వహించిన ఎస్సై సిహెచ్ దుర్గాప్రసాద్. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నరసన్నపేట పట్టణంలో పలు ప్రాంతాలలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. వాహన పత్రాలు లేని వారిపై అపరాధ రుసుము విధించి వాహనాలు సీజ్ చేస్తామన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలు, అన్ని రకాల వాహనాలలో తప్పనిసరిగా ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మైనర్ రైడింగ్, హార్స్ రైడింగ్ పై దృష్టి సారించామని, మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు సూచించారు. సురక్షిత ప్రయాణానికి ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించిన ఎస్సై సిహెచ్ దుర్గాప్రసాద్. ఈ తనిఖీలలో పోలీసులు పాల్గొన్నారు.

## నేడు విభిన్న ప్రతిభావంతుల ప్రత్యేక గ్రీవెన్స్ స్వాభిమాన్

**- సహాయ సంచాలకులు కె.కవిత**



**శ్రీకాకుళం, మే 15, మేజర్‌న్యూస్:** ప్రతి నెల మూడవ శుక్రవారం నిర్వహిస్తున్న స్వాభిమాన్ వినతుల స్వీకరణ కార్యక్రమం ఉదయం 10.00 గంటలకు, విభిన్న ప్రతిభావంతుల ప్రత్యేక గ్రీవెన్స్ స్వాభిమాన్ కార్యక్రమం, జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు వినతుల స్వీకరణ జరుగునని, ఈ అవకాశాన్ని జిల్లాలో ఉన్న విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలని విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకులు కె.కవిత పేర్కొన్నారు.

## 19 నుండి సప్లమెంటరీ పరీక్షలు..



**నరసన్నపేట, మే 15, మేజర్‌న్యూస్:** ఈనెల 19వ తేదీ నుండి 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు విద్యార్థులకు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైడి వెంకట్రావు తెలియజేశారు. మార్చిలో జరిగిన 10వ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత పొందని విద్యార్థులకు శుక్రవారం పాఠశాల కార్యాలయంలో హాల్ టికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణత పొందవలసిందిగా సూచించారు. విద్యా సంవత్సరం నష్టపోకుండా తదుపరి కోర్సులో చేరేందుకు ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రభుత్వము వెంటనే సప్లమెంటరీ పరీక్షలు నిర్వహిస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, మిగిలిన ఒకటి రెండు పరీక్షలలో ఉత్తీర్ణత పొందాలని ఆయన విజ్ఞప్తి చేస్తారు.

## పిడుగు పాటు మృతురాలు కుటుంబాన్ని ఆదుకోండి

**- ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్**



**కొత్తూరు, మే 15, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం అడ్డంగి లో రెండు రోజుల క్రిందట పిడుగు పాటు కు మృతిచెందిన సవర చిన్నారి కుటుంబానికి ఆదు కోవాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మక అప్పన్న ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.అడ్డంగి పంచాయితీ దిగువ మల్లెల గూడ గ్రామానికి చెందిన అవివాహిత సవర చిన్నారి మేకలు కాపలాకు వెళ్లిందని, ఆ సమయంలో పిడుగు పడి మృతి చెందిందని, ఆ కుటుంబానికి పెద్ద దిక్కు ఉంది పోషణ సాగిస్తుందని అన్నారు.చిన్నారి చనిపోవడం తో బాల్యం లో ఉన్న చెల్లెలు, తమ్ముడు పై పోషణ భారం పడిందని ఆయన అన్నారు. ప్రభుత్వం తక్షణమే చిన్నారి కుటుంబానికి ఎక్సగ్రెషియో ఇచ్చి ఆదుకోవాలని అన్నారు ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే స్పందించి చర్యలు తీసుకొని కుటుంబాన్ని ఆదుకోవాలనికోరారు.మీడియా సమావేశంలో ఆదివాసీలు సవర చిన్న సవర బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ సభ్యత్వం కార్డులు పంపిణీ

**- యువ నాయకులు కృష్ణ మోహన్**



**కోటబొమ్మాళి, మే 15, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాళి మండలం, తాటిపర్తి గ్రామంలో ఇటీవల నమోదు చేసిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులు గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తనయుడు కింజరాపు కృష్ణ మోహన్ నాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని వారి సంక్షేమానికి తొలి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రతి కార్యకర్తకి అండగా ఉంటుందని అన్నారు. మునుపెన్నడూ ఎప్పుడు జరగని విధంగా 286 టీడీపీ సభ్యత్వాలు జరగడం విశేషం.ఈ కార్యక్రమంలో మెండ వెంకటేశ్వర్లు గారు,మెండ వెంకటరమణ గారు మరియు గ్రామంలో నాయుకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల ప్రత్యేక పూజలలో ఉప సర్పంచ్ దంపతులు



**నరసన్నపేట, మే 15, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాల పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు దంపతులు. ఆలయ ప్రధాన అర్చకులు సత్య సాయి కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు, స్వామి వారి జ్ఞాపికను అందజేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గజవాహన సేవా కార్యక్రమాన్ని గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. విశేషంగా పాల్గొన్న భక్తులు స్వామివారి, గోవింద నామస్మరణతో, కీర్తనలతో, కోలాట బృందాలతో ఆహ్లాదకరంగా స్వామి రథోత్సవాన్ని నిర్వహించారు.

## కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శ్రీనగర్ పర్యటన



**శ్రీకాకుళం, మే 15, మేజర్‌న్యూస్:** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శ్రీనగర్ విమానాశ్రయాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఇటీవల పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత ఏర్పడిన సంక్లిష్ట పరిస్థితులలో కూడా అప్రమత్తంగా సేవలందించిన విమానాశ్రయ సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రయాణికుల భద్రతను ప్రాధాన్యతగా తీసుకుని, వారిలో భయం లేకుండా నిరంతరంగా సేవలందించిన తీరును మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రశంసించారు. భద్రతా దళాలు, జమ్మూ %ఴ% కాశ్మీర్ పోలీసులు, అలాగే విమానాశ్రయ అధికారులు సమర్థవంతంగా సమన్వయం చేసుకోవడం వల్ల ప్రయాణీకులను సురక్షితంగా తరలించగలిగామని ఆయన పేర్కొన్నారు. విమానాశ్రయంలో అందించిన సహాయక చర్యలు, భద్రతా ఏర్పాట్లు మరియు మౌలిక సదుపాయాల పట్ల మంత్రి అభినందనలు తెలియజేశారు. గత కొన్ని రోజులుగా నిలిపివేయబడిన విమాన సర్వీసులను నేడు శ్రీనగర్ నుండి మళ్లీ పునః ప్రారంభిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అలాగే, శ్రీనగర్‌లోని ప్రసిద్ధ లాల్ చౌక్ వద్ద ఉన్న పోలో వ్యూ మార్కెట్‌ను కూడా సందర్శించారు. మంత్రి రామ్మోహన్ నాయుడు స్థానిక దుకాణదారులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ఈ ప్రాంతంలో సాధారణ పరిస్థితులను తీసుకురావడానికి మరియు పర్యాటకాన్ని మరల ఆకర్షించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ గురించి వారికి హామీ ఇచ్చారు. శ్రీనగర్ విమానాశ్రయం ద్వారా ప్రయాణించే ప్రయాణికులకు మరింత సురక్షితమైన, సౌకర్యవంతమైన అనుభవం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు.

## దుర్భరంగా యరకాచి చెరువు



**కోటబొమ్మాళి, మే 15, మేజర్‌న్యూస్:** స్థానిక మేజరు పంచాయతీ పరిధిలో గల యరకాచి చెరువు చెత్తాచెదారంతో దుర్భరంగా ఉన్నప్పటికీ పట్టించుకొనేవారే లేరని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గత కొన్నేళ్ళుగా అధికారులు, ప్రజాప్రతినిధులు యరకాచి చెరువు పై కన్నెత్తి చూడకపోవడంతో రోజురోజుకి చెత్తాచెదారంతో అధ్వన్నంగా తయారైంది. 10 ఏళ్ళుగా మరమ్మత్తు పనులు నిర్వహించకపోవడంతో చెరువు నుంచి దుర్గంధపు వాసన వస్తుండడంతో చెరువుకు స్నానంకు వచ్చేవారు రోగాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా కోటబొమ్మాళి ప్రజలకు ఈ చెరువు ఎంతో అవసరమైనది. ఈ చెరువు వద్దనే కర్మకాండలుతో పాటు పూజలు, వ్రతాలు చేస్తుంటారు. ఈ చెరువుకు అనుకొని అయ్యప్పగుడి, హనుమాన్ మందిరంతో పాటు కళ్యాణ మండలం, పంచాయతీ కార్యాలయం ఉండడంతో ఈ ప్రాంతం ఆధ్యాత్మిక ప్రాంతంగా పేరుగాంచింది. ఈ చెరువులో ఉన్న చెత్తాచెదారం తొలగించి, ఉపాధిహామీ సిబ్బంది ద్వారా పనులు నిర్వహించి చెరువుకు మరమ్మత్తు పనులు చేయాలని, అలాగే చెరువు గట్లుపై మొక్కలు నాటి, నిత్యం చెరువు నిండా నీరు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఉష్ణతాపం నుండి ఉపశమనం.. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రాపై సమీక్ష



**బాడంగి, మే 15, మేజర్ న్యూస్:** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారంమండల అధికారులు కి మరియు పంచాయతీ కార్యదర్శులకు ఉష్ణతాపము నుండి ఉపశమానం మరియు స్వర్ణాంధ్ర... స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం పై సమీక్ష సమావేశమును నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపిడిఓ ఎస్ రామకృష్ణ మే నెల మూడువ శనివారం చేయాల్సిన కార్యక్రమం బీట్ ది హార్ట్ ట్రాఫిక్ జంక్షన్ లో మార్కెట్లు బస్ స్టాప్ లు మతపరమైన ప్రదేశాలు మరియు ఇతర జన సాంద్రత ఉన్న ప్రదేశాల్లో షెడ్ నెట్లను ఏర్పాటు చేయాలి భవనాల వేడిమిని తగ్గించేందుకు మరియు జీవన వైవిధ్యాన్ని ప్రోత్సహించేందుకు రూఫ్ టాప్ గార్డెనింగ్ మరియు మొక్కలు నాటే కార్యక్రమాలను ప్రోత్సహించాలని,.ప్రభుత్వ కార్యాలయాలు మరియు తక్కువ ఆదాయ కుటుంబాల ఇళ్లపై తెల్ల రంగు సౌర ప్రతిబింబిత పెయింట్లను వేసేందుకు ప్రోత్సహించాలని ప్రజలకు త్రాగునీటి అందుబాటును కల్పించేందుకు ప్రధాన ప్రదేశాల్లో త్రాగునీటి బూత్ లు మరియు మట్టి కుండలను ఏర్పాటు చేయాలని,పాఠశాలలు కార్యాలయాలు మరియు ప్రభుత్వ భవనాల్లో వర్షపునీటి సంరక్షణ కోసం రైన్ వాటర్ హార్వెస్టింగ్ సౌకర్యాలను నిర్మించాలని,రోడ్డు పక్కన పాఠశాల ప్రాంగణాల్లో పార్కుల్లో మరియు కాళీ భూముల్లో నీడనిచ్చే చెట్లను ప్రాధాన్యతగా పెట్టి మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించాలి.వృద్ధులు పిల్లలు మరియు బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే కార్మికుల కోసం ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలి వడదెబ్బ మరియు సంబంధిత వ్యాధుల నివారణ మరియు ప్రాథమిక చికిత్సపై అవగాహన కల్పించాలని,పక్షులు మరియు మూగజీవులకు నీళ్లు అందించేందుకు జంక్షన్లు పార్కులు దేవాలయాల చుట్టుపక్కల మట్టి పాత్రలను ఉంచాలి మరియు కంపెనీ చేయాలి,వేడి నివారణ పారిశుద్ధ్యం మరియు ప్రజా సంక్షేమంలో పాల్గొన్న ఫ్రంట్ లైన్ వర్కర్లు వాలంటీర్లు ఎస్ హెచ్ జి లు మరియు ఎన్ జి ఓ లకు గుర్తింపు మరియు బహుమతులు ఇవ్వాలి, రెన్యువబుల్ ఎనర్జీ వ్యర్థాల నిర్వహణ మరియు వాతావరణ మార్పుల నిర్వహణపై అవగాహన కల్పించి దీర్ఘకాలిక పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించాలి, ప్రభుత్వ భవనాలు మరియు బలహీన వర్గాల కోసం ఈకో కూల్ రూఫ్ సాంకేతికతల వినియోగాన్ని ప్రోత్సహించాలని,వేసవి డ్రైవ్ ల సమయంలో ప్రజా మరియు సంస్థల కార్యక్రమాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించి పునర్వినియోగ జల సీసాలను ప్రోత్సహించాలని,ఉష్ణతాపం నుంచి ఉపశమనం అనే అంశంపై పాఠశాలల్లో డ్రాయింగ్ పోస్టర్ తయారీ వ్యాసరచన పోటీలు నిర్వహించాలని, వృధా నీటి నిరోధానికి సంబంధించి కమ్యూనిటీ, వేడి గాలిపై అవగాహన కల్పించే పోస్టర్లు మరియు ఆడియో సందేశాలను కేబుల్ నెట్వర్క్ లు ఆటోలు మరియు వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రచారం చేయాలని,గ్రామీణ మరియు పట్టణ పరిసరాల్లో పశువుల కోసం నీటి ఏర్పాట్లు నీడ ఇచ్చే షెడ్లు ఏర్పాటు చేయాలి వాటి ఆరోగ్యాన్ని పర్యవేక్షించేందుకు పశువైద్య బృందాలను సమీకరించాలని,గౌరవ ప్రజా ప్రతినిధులను ఎన్ జి ఓ లను ఎస్ హెచ్ జి లను పారిశ్రామికవేత్తలను భాగస్వామ్యం చేయవలెనని ఆయన అన్నారు వీటన్నిటిని తప్పనిసరిగా అమలు చేయాలని ఆయన అన్నారు

## పెద్దూరులో పరిసరాలు పరిశుభ్రతకు చర్యలు



**గరుగుబిల్లి, మే15, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెద్దూరు గ్రామ పంచాయతీలో పరిసరాలు పరిశుభ్రతకు అవసరమైన చర్యలు చేపడుతున్నారు. ఈమేరకు ప్రధాన వీధితో పాటు ఆయా వీధులలో చెత్తాచెదారంను రహదారిపై లేకుండా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని గ్రామపంచాయతీ సర్పంచ్ మచ్చ నారాయణమ్మ, ఉపసర్పంచ్ తెర్లి ఎల్లము నాయుడులు తెలిపారు. ప్రస్తుతం గ్రామంలోని ఆయా వీధుల లో పరిసరాలు పరిశుభ్రం చేసిన అనంతరం కాలువల్లో బ్లీచింగ్ , ఫినాయిలు వేయించడం జరుగు తుందని పేర్కొన్నారు.గ్రామ పంచా యతీలో వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు మరియు దోమల నివారణకు గ్రామంలోని ప్రధాన వీధితో పాటు ఆయా వీధుల్లోని కాలువల్లో పూడికలు తొలగించే దుకు అవసరమైన చర్యలు చేపడు తున్నామని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ పరిధిలో పలుచోట్ల ఉన్న పిచ్చిమొక్కలను తొలగించే దుకు చర్యలు చేపడుతున్నామని ఉప సర్పంచ్ ఎల్లమునాయుడు తెలిపారు.

## ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



**మెరక ముడిదాం మే 15 మేజర్ న్యూస్:** పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఆల్తి రాంబాబు గురువారం మండలంలో గల గర్భాం ప్రాథమిక పాఠశాల ఆవరణలో మిత్ర సంఘాలతో కలిసి ఉపాధ్యాయ సమస్యలపై పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ మోడల్ ప్రైమరీ పాఠశాలలో రోల్ 45 లో లో యస్ ఎ లను హెచ్ ఎం లుగా నియమిస్తూ పీ యస్ హెచ్ ఎం పదోన్నతి అవకాశాలను యస్ జి టి కు లకు లేకుండా అన్యాయం జరుగుతుందని అన్నారు. పి యస్ హెచ్ ఎం అనే కేడర్లో ఈ అన్యాయాన్ని సరి దిద్ది యస్ జి టి లకు పీ యస్ హెచ్ ఎం లుగా పదోన్నతి అవకాశం కల్పించమని 1995 డి యస్ సి లో యస్ ఏ ప్రమోషన్ పొందని ఎస్టీటీలు కు చెందిన 30 సంవత్సరముల అనుభవం గల టీచర్లు కోరు చున్నారని అన్నారు, అలాగే 1995 ,96, 98 డి యస్ సి వారు యస్ ఎ ప్రమోషన్ రానివారు పదోన్నతి అవకాశాలను కోల్పోతున్నారని, ఎల్పీ అగైనెస్ట్ పోస్టు లో పని చేస్తున్న ఎల్పీ లను వెకన్సీ గా చూపించాలని మరియు 2002 యస్ ఎ ప్రొమోటీసు లను సీనియారిటీ జాబితాలో 2002 డైరెక్ట్ రిక్రూట్స్ కంటే యస్ ఎ టు హెచ్ ఎం సీనియారిటీ లిస్టు లో ముందు ఉంచాలని కోరారు .ఈ కార్యక్రమం లో మండల యూనిట్ ప్రెసిడెంట్ ఆర్ సింహాద్రి, ఆపస్ జిల్లా నాయకులు యస్ .రమణ, బిటీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి టి వి వి ఎల్ ఎఎన్ నరసింహం, ఎం. శ్రీనివాసరావు, ఎం. హేమ, పి రమేష్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జయక్రిష్ణ



**సీతంపేట మే 15 మేజర్ న్యూస్:** చౌదరి ప్రకాశరావు కృష్ణవేణి దంపతుల ఆహ్వానం మేరకు భామిని మండలం ఘనసర గ్రామంలో జరిగిన మురళీకృష్ణ, భార్గవి ల వివాహ వేడుకలకు హాజరయ్యి.. వధూవరులను ఆశీర్వదించిన పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ .

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**గరుగుబిల్లి, మే15, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా ట్రాన్స్ కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆదేశాల మేరకు గరుగుబిల్లి మండల కేంద్రం విద్యుత్ సబ్ స్టేషన్ నిర్వహణ పనులు కారణంగా ఆయా గ్రామాల కు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపు దల చేస్తున్నారు.నిర్వహణ పనులు కార ణంగా గరుగుబిల్లి, ఉద్దవోలు, రావుపల్లి,ఖడ్దర పరిధిలోని గ్రామా లకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నారు.ఈమేరకు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు గరుగుబిల్లి తోపాటు గొట్టివలస, గొల్లవానివలస,తులసి రామినాయుడువలస మరుపెంట, దలాయివలస, బురదవెంకటాపురం, పెద్దూరు, చినగుడబ,పెదగుడబ, వల్లరిగుడబ, సన్యాసిరాజుపేట, కొత్తపల్లి, శివ్వాం ,సీమలవానివలస, పోలినాయుడువలస, తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయనున్నారు.ఆయా గ్రామాల పరిధిలో పలుచోట్ల వాలి పోయిన విద్యుత్తు స్తంభాలను సరి చేయడంతో పాటు, విద్యుత్తు సరఫరా చేస్తున్న విద్యుత్తు లైన్ లకు ఆనుకుని ఉన్న చెట్టు కొమ్మలను తొలగించడం జరుగుతుందన్నారు. నిర్వహణ పనులు కారణంగా విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయనున్న నేపథ్యంలో వినియోగ దారులు ఈవిషయంను గమనిం చాలని మండల విద్యుత్ శాఖ అసి స్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనువాస నాయుడు తెలిపారు.

## పురుగు మందు తాగి వృద్ధుడు ఆత్మహత్య



**రామభద్రపురం, మే15, మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి చెందిన చింతల రామినాయుడు(80) పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు ఈ నెల 7న కడుపునొప్పికి తట్టుకోలేక పొలంలో పురుగుమందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే బాడంగి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేయించి మెరుగైన వైద్య సేవల కొరకు జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందజేశారు. అక్కడ వైద్య సేవలు పొందుతూ మృతి చెందారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ చెప్పారు.

## కొనసాగుతున్న వేసవి శిక్షణా శిబిరం



**గరుగుబిల్లి, మే15, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వ హిస్తున్న వేసవి శిక్షణ శిబిరం కొనసాగుతోంది. ఈమేరకు శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగముగా విద్యా ర్థులకు గురువారం క్రీడా పోటీలను నిర్వహించారు.అదే విధముగా విద్యార్థులకు కథలు చెప్పడం, స్పోకెన్ ఇంగ్లీష్ ,ఇంగ్లీష్ గ్రామర్ , తెలుగు గ్రామర్,క్విజ్ పోటీలు, నిర్వహించారు. ఈమేరకు వేసవి శిక్షణ శిబిరంను రాష్ట్ర పౌర గ్రంథా లయ శాఖ సంచాలకులు ఎ కృష్ణ మోహన్ ఉత్తర్వులు మేరకు, ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథా లయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మీ ఆదేశాలు మేరకు మండల కేంద్రం లోని శాఖా గ్రంథాలయంలో నిర్వ హించడం జరుగుతోందని శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు తెలిపారు.వేసవి శిక్షణ శిబిరంకు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెంది న విద్యార్థులతో పాటు, జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నారని పేర్కొ న్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదు వుతున్న విద్యార్థులకు నుంచి జూన్ ఆరవ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరమును గ్రంథాలయంలో నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కథలు వినుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్ష ,ఆటల పోటీలు తదితర కార్యక్రమాలను ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు. ఈమేరకు వేసవి శిక్షణ శిబిరమును విద్యార్థులు సద్వి నియోగం చేసుకోవాలని శాఖా గ్రంథా లయం నిర్వాహకులు మధుసూదన రావు కోరారు.

## ఇందిరా కాలనీలో చురుగ్గా పారిశుద్ధ్య పనులు



**నెల్లిమర్ల, మే 15, మేజర్ న్యూస్:** నగర పంచాయతీ పరిధిలోని ఇందిరా కాలనీలో పారిశుద్ధ్య పనులు గురువారం చురుగ్గా నిర్వహించారు. ప్రత్యేక పారిశుద్ధ్య పనుల్లో భాగంగా ఇక్కడి ప్రధాన రహదారిలో ఉన్న మురుగునీటి కాలువల్లో పూడికలు తొలగించారు. ఈ పనులను కమిషనర్ ఏ తారక్ నాథ్ పర్యవేక్షించారు. కాలువల్లో ఎవరూ చెత్త వెయ్యరాదని ఆయన సూచించారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర్, సచివాలయ కార్యదర్శులు ఉన్నారు.

## నవధాన్యాలు సాగు నేలతల్లి బాగు



**బాడంగి, మే 15, మేజర్ న్యూస్:** మండలంలోని బొత్స వాయినవస గ్రామంలో ఆర్బీ ఎస్ కేంద్రంలో గురువారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ వన్ వై ఈశ్వరరావు ఆధ్వర్యంలో "పీఎండీఎస్ విత్తనాల పంపిణీ కార్యక్రమం" విజయవంతంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మొత్తం 18 రకాల విత్తనాలను కలపడం జరిగింది."నవధాన్యాల సాగు – నేలతల్లి బాగు" కార్యక్రమంలో గ్రామంలోని రైతులంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వీహెచ్ఏ భారతి, బి. ఆదినారాయణ, ఏ. శ్రీరాములు, ఐసిఆర్పి భవాని తదితరులు పాల్గొన్నారు రైతుల్లో సుస్థిర సాగు పద్ధతులపై అవగాహన పెంపొందించే దిశగా ఈ కార్యక్రమం ఉపయుక్తంగా నిలుస్తుంది అని రైతులంతా నవధాన్యాలు సాగు చేయాలని ఆయన అవగాహన కల్పించారు

## కుట్టు మిషన్లు ద్వారా జీవనోపాధి మెరుగుపర్చుకోండి: ఎమ్మెల్యే జయకృష్ణ



**సీతంపేట మే 15 మేజర్ న్యూస్:** భామిని మండల పరిధిలో భామిని పట్టణ కేంద్రం నందు గల మహిళా ప్రాంగణం భవనం నందు బి.సి. కార్పొరేషన్ ద్వారా 90 రోజుల ఉచిత కుట్టు శిక్షణ – శిక్షణానంతరం ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ పథకం లో భాగంగా శిక్షణా శిబిరాన్ని పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నిమ్మక జయక్రిష్ణ గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా మహిళలు కుట్టు మిషన్ లు ద్వారా జీవనో పాది మెరుగు పర్చు కోవాలని జయకృష్ణ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి. రవి నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎం. జగదీశ్వర రావు, మాజీ ఎంపీపీ భూపతి ఆనందరావు, జీసిసి రాష్ట్ర డైరెక్టర్ నిమ్మల నిబ్రహం,అంపిలి కేశవరావు, జనసేన పార్టీ అధ్యక్షులు రుంకు కిరణ్ కుమార్, ఉష, పాశర్ల నాగేశ్వరావు,రాజు, బిడ్డిక ప్రసాద్, పిన్నింటి సురేష్, లోపింటి రాజేష్, కోరాడ రాజేష్, తిరుపతి, భామిని మండల వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి



**సీతానగరం, మే 15 మేజర్ న్యూస్:** మే 20 సార్వత్రిక సమ్మె జయప్రదానికై మండలంలో బగ్గం దొరవలస. బల్లకృష్ణపురం గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ఉపాధి హామీ వేతనదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సిఐటియు నాయకులు. రెడ్డి ఈశ్వరరావు,గవర వెంకటరమణ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో లేబర్ కోడ్లను ప్రవేశపెట్టడం ద్వారా కార్మికుల యొక్క హక్కులను కేంద్ర ప్రభుత్వం హరిస్తున్నదని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల యొక్క వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అసంఘటితరంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, భవనిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను భవనిర్మా కార్మికులకే ఖర్చు పెట్టేలా చట్టం రూపొందించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం నిర్వాహకులకు కనీస వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజనులు, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, గ్రామీణ వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఆర్ రాము. వై రామారావు, యం, నాగరాజు పాల్గొన్నారు.

## 102 రకాల వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జయకృష్ణ



**సీతంపేట మే 15 మేజర్ న్యూస్:** భామిని మండలం ఘనసర పంచాయితీ లో వ్యవసాయ యాంత్రీకరణ లో భాగంగా గురువారం మండల రైతులు కు పవర్ వీడర్స్ 26, పవర్ స్ప్రేయర్స్ 17, బ్యాటరీ స్ప్రేయర్స్ 36,కల్టివేటర్ రిజిడ్–270కేజీ 10, కల్టివేటర్ రిజిడ్ –300కేజీ 5, దమ్ము సెట్లు 8, మొత్తంగా 102 యంత్రాలు గౌరవ పాలకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నిమ్మక జయక్రిష్ణ గారు పంపిణీ చేసారుఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి. రవి నాయుడు,అగ్రికల్చర్ ఆఫీసర్ సింహాచలం, ప్రధాన కార్యదర్శి ఎం. జగదీశ్వర రావు, మాజీ ఎంపీపీ భూపతి ఆనందరావు, జి సిసి రాష్ట్ర డైరెక్టర్ నిమ్మల నిబ్రహం,అంపిలి కేశవరావు, జనసేన పార్టీ అధ్యక్షులు రుంకు కిరణ్ కుమార్, ఉష పాశర్ల నాగేశ్వరావు,రాజు, బిడ్డిక ప్రసాద్, పిన్నింటి సురేష్, లోపింటి రాజేష్, కోరాడ రాజేష్, తిరుపతి ,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్త లు, భామిని మండల వ్యవసాయ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు

## భారత్ జవాన్లకు మద్దతుగా నేడు సంఘీభావ ర్యాలీ



**పార్వతీపురం,మే 15, మేజర్ న్యూస్ :** మన భారతదేశంపై పిరికిపంద దెబ్బ తీసిన పాకిస్తానీలకు ఆపరేషన్ సింధూర్ ద్వారా తగిన బుద్ధి చెప్పిన మన భారతదేశ సైనికుల సాహసం గొప్పదనే పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా చేపట్టిన మన భారత సైనికులకు సంఘీభావంగా రేపు శుక్రవారం ఉదయం 10 గంటలకు పార్వతీపురం పాత బస్టాండ్ నుంచి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు జాతీయ జెండాలు పట్టుకొని సంఘీభావ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా జరగబోయే ఈ ర్యాలీలో పలువురు వ్యాపారవేత్తలు, విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, లైన్స్ క్లబ్ సభ్యులు, అలాగే యువతి యువకులు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు పార్వతీపురం నియోజకవర్గంతో పాటు పట్టణ మరియు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మన భారతదేశంపై దాడులు జరిగితే ఎటువంటి బుద్ధి చెప్పాలో మన ఆర్మీ జవాన్లు ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచానికి చాటి చెప్పడం గర్వంగా ఉందన్నారు. రేపు మనందరం చేసే కార్యక్రమం భవిష్యత్ తరాలకు ఆదర్శం కావాలని అన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ జాతీయ జెండాలతో పాల్గొనాలని, జాతీయ జెండా లేకపోతే నేనే స్వయంగా జెండా అందిస్తానని, అందరూ పాల్గొనాలని పేరుపేరునా ఓ భారతీయ పౌరుడిగా కోరుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్బర్స్ బొడ్డు పైడిరాజు,కూటమి నాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు

## నవధాన్యాలు సాగుపై రైతులకు అవగాహన



**బాడంగి, మే 15, మేజర్ న్యూస్:** బాడంగి సచివాలయం ప్రాంగణంలో బాడంగి మరియు వీరసాగరం గ్రామాలకు చెందిన రైతుల కోసం ఒక ప్రాముఖ్యత గల వ్యవసాయ కార్యక్రమం గురువారం ఎం ఏ ఓ. కేశిరీషఆధ్వర్యంలోనిర్వహించారు ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ కండి రమేష్ , ఎంపీటీసీ సభ్యులు దేవరపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన విజయవంతంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో 18 రకాల విత్తనాలతో కూడిన నవధాన్యాలు కలిపి రైతులకు అందించడం జరిగింది. ఈ నూతన సాగు విధానాల ద్వారా నేలతల్లి ఆరోగ్యంగా మారుతుందని, నేల జీవావైవిధ్యం పెరుగుతుందని, వానపాముల వంటి లాభదాయక జీవులు అభివృద్ధి చెందుతాయని ఎంఏఓ రైతులకు వివరించారు. అదే విధంగా, నేలలో సేంద్రీయ కార్బన్ శాతం పెరిగి, పంటల్లో కలుపు నష్టాలు తగ్గి, వరి పంట దిగుబడుల్లో వృద్ధి సాధ్యమవుతుందని తెలియజేశారు.రైతులందరూ తమ పొలాల్లో నవధాన్యాలను అమలు చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమానికి గ్రామ సెక్రటరీ ఎం ధనుంజయ నాయుడు, వీఆర్వో రెడ్డి వెంకటరమణ, వ్యవసాయ సహాయకులు ఎం.జయలక్ష్మి ఐసీఆర్పీ లు రామలక్ష్మి, ఎం.సుభద్ర, యూనిట్ ఇంచార్జ్ ఎల్ వన్ వై సత్యనారాయణ పలువురు రైతులు మరియు మహిళా రైతులు హాజరయ్యారు.

## ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పిస్తాం: జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, మే 15 (మేజర్ న్యూస్):** నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి పక్క రహదారి సౌకర్యం కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి అన్నారు. గురువారం గుమ్మలక్ష్మీపురం మండలంలో గల లక్కగూడ గ్రామం నుండి సదనుగూడ గ్రామం వరకు 75 లక్షలు నిధులతో నూతనంగా నిర్మించిన తారు రోడ్డును కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, రహదారుల నిర్మాణం కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. సదనుగూడ గ్రామాన్ని ఎమ్మెల్యే సందర్శించి ప్రజలతో మాట్లాడారు. వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రారంభోత్సవానికి ముందు ఎమ్మెల్యే మొక్కని నాటారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్పర్సన్ కద్రక కళావతి, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, నియోజకవర్గ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అడ్డాకుల నరేష్, నాయకులు రామారావు, ప్రసాద్, చిన్న, రాజేష్, మన్మథ, కొండలరావు, యువరాజ్, అప్పలస్వామి, భాస్కరరావు, ఐటీడీఏ డీ ఈ చాణక్య, ఏ ఈ అప్పారావు, రెవిన్యూ అధికారులు కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి: ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, మే 15, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక) నిలుస్తుంది,ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, పార్వతీపురం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని ఎమ్మెల్యే విజయ్ చంద్ర పేర్కొన్నారు. గురువారం టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో పట్టణం నుంచి ప్రజానికం, పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యల అర్జీలను ఎమ్మెల్యే విజయ్ చంద్ర దృష్టికి తీసుకువచ్చారు.ప్రజల సమస్యలను విన్న ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు.

## ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జయక్రిష్ణ



**పాలకొండ, మే 15, మేజర్ న్యూస్ :** నగర పంచాయితీ పరిధిలో కోర్టు ఎదురుగా గల ఇన్నోవేషన్స్ రెండవ అంతస్తు నందు బి.సి. కార్పొరేషన్ ద్వారా 90 రోజుల ఉచిత కుట్టు శిక్షణ – శిక్షణానంతరం ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ పథకం లో భాగంగా శిక్షణా శిబిరాన్ని పాలకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రత్నరాజ్,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు , ఎంపీపీ బొమ్మాళి భాను, పాలకొండ టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గంట సంతోష్,కౌన్సిలర్ కోరికన గంగు నాయుడు, అంపోలు శ్రీను,జవరాజు,ఆకుల కుమార్,పాలకొండ జనసేన నాయకులు రాజేష్,ప్రశాంత్, రమేష్, వీరఘట్టం జనసేన నాయకులు జానీ, మరియు పాలకొండ మండలంలో వివిధ హెూదాలో ఉన్న నాయకులు మరియు కార్యకర్తలు పాల్గున్నారు.

## నేడు ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరుకు ఇంటర్వ్యూలు



**గరుగుబిల్లి,మే 15,మేజర్ న్యూస్:** ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు నిమిత్తం దరఖాస్తులు చేసుకున్న వారికి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గురువారం స్థానిక విలేకరులతో మాట్లా డారు.ఎస్ సి కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు నిమిత్తం దర ఖాస్తులు చేసుకున్న వారు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంకు సంబంధిత ధ్రువపత్రాలతో ఉదయం 10:30 గంటలకు హాజరు కావాల్సి ఉందని తెలిపారు. అర్హులైన వారికి రుణాలు మంజూరుకు సంబంధించి ఎంపిక నిమిత్తం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం అధికారులతో పాటు,మండల పరిధిలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ అధికారులు, స్టేట్ బ్యాంక్, యూని యన్ బ్యాంక్ అధికారులు హాజరు కానున్నారని పేర్కొన్నారు.




## మూడు పద్ధతుల ద్వారా డెంగ్యూను ఓడించండి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు




**పార్వతీపురం, మే 15, సూర్య మేజర్ న్యూస్ :** పరిశీలించడం, శుభ్రం చేయడం, మూతలు పెట్టి ఉంచడం వంటి మూడు పద్ధతుల ద్వారా ఆర్బోవైరస్ తరగతికి చెందిన డెంగ్యూ వైరస్ వలన వచ్చే డెంగ్యూను ఓడించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు వెల్లడించారు. శుక్రవారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. డెంగ్యూ, వైరస్ వలన వస్తుందని, ఇది మనిషి నుంచి మనిషికి ఏడిస్ ఈజిప్ట్ దోమల ద్వారా సంక్రమిస్తుందని, దీన్నే టైగర్ దోమ అని కూడా పిలుస్తారని తెలిపారు. ఈ దోమలు ఇంటిలోపల, ఆవరణలో ఉంటాయని, పగటిపూట మాత్రమే కుడతాయని చెప్పారు. కాబట్టి త్వరితగతిన ఎక్కువ మందికి వ్యాధి వ్యాపించే అవకాశం ఉంటుందని, ఈ దోమ మంచినీటి నిల్వలలో మాత్రమే గుడ్లు పెడుతుందని చెప్పారు. ఈ వైరస్ వలన ఒకటి కంటే ఎక్కువసార్లు కూడా డెంగీ రావచ్చుని, మన జిల్లాలో గతేడాది 123 డెంగ్యూ కేసులు నమోదు కాగా, ఈ ఏడాదిలో ఇప్పటివరకు 4 డెంగ్యూ కేసులు నమోదైనట్లు గుర్తుచేసారు. ఆకస్మికంగా తీవ్రమైన జ్వరం, తలనొప్పి, విపరీతమైన కండరాలు, కీళ్ళ నొప్పులు, కళ్ళు నొప్పులు, కంటి కదలిక తగ్గటం మరియు నొప్పి, ఒక్కొక్కసారి శరీరంలో ఎర్రటి దద్దుర్లు,చిగుళ్ళ నుండి రక్తస్రావం, అధిక దాహం, నోరు ఎండిపోవడం వంటివి డెంగ్యూ లక్షణాలని పేర్కొన్నారు. ముఖ్యంగా డెంగీ జ్వరం, డెంగీ హెమరేజ్ జ్వరం, డెంగీ షాక్ సింధ్రోమ్ వంటి లక్షణాల ద్వారా ఈ వ్యాధి బయటపడుతుందని ఆయన వివరించారు. డెంగ్యూ సోకిన వీరికి ఎర్రటి దద్దుర్లు వచ్చిన సమయంలో రక్తంలో ప్లేట్ లెట్స్ తగ్గినా సాధారణ స్థితికి చేరుకుంటారని అన్నారు. మిగతా రెండు రకాలలో ( డెంగీ హెమరేజ్, డెంగీ షాక్ సింధ్రోమ్ ) రక్తంలో ప్లేట్ లెట్స్ బాగా తగ్గడం వల్ల వీరికి చికిత్స అందిస్తూ, ప్లేట్ లెట్లు ఎక్కించవలసి వస్తుందని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిలో ప్రమాదం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, వీరు త్వరిత గతిన చికిత్స చేయించుకోవాలని డిఎంహెచ్ఓ సూచించారు. డెంగీ వ్యాధి వచ్చిన తదుపరి చికిత్స తీసుకోవడం కంటే ముందే నివారణ చర్యలు చేపట్టడం మంచిదని, ఈ దిగువ తెలిపిన నివారణ చర్యలు ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఆయన సూచించారు. ఇంటిలోపల, ఆవరణలో ఎక్కడా మూతలేకుండా కొద్దిగా కూడా నీళ్ళు నిల్వ ఉంచకూడదు. ఉదాహరణకు పూలకుండీల క్రింద, పెంకులు, కొబ్బరి బోండాలు, రుబ్బురోళ్ళు, పనికిరాని వస్తువులు, పాత టైర్లు, తాగి పడేసిన టీ కప్పులు, సీసాలు, నీటి ట్యాంకులు, సంపులు, కూలర్లు, నీటి గుంటలు మొదలగునవి. ఇంటిలో నీరు నిల్వలు ఉన్న పాత్రల పైన మూతలు పెట్టాలి.వారానికి ఒకసారి అన్ని నీటి నిల్వలను పారపోసి, పాత్రలను శుభ్రంగా తుడిచి పెట్టుకోవాలి. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే" పాటించాలి. ఇంటిలో లేదా ఆవరణలో ముస్కిటో మొక్కలు బంతి, పుదీనా మొదలైన మొక్కలను పెంచుకోవాలి.డెంగీ అని అనుమానం వచ్చిన వెంటనే పట్టణ / ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్ష చేయించుకోవాలి.దోమలు పుట్టకుండా కుట్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడుకోవాలి.వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలి. దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

## 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి




**గుమ్మలక్ష్మీపురం, మే 15, మేజర్ న్యూస్:** మే 20 సార్వత్రిక సమ్మె జయప్ర దానికై గుమ్మ లక్ష్మీపురం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో గురువారం వివిధ రంగాల కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా కార్యదర్శి బి వి రమణ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో లేబర్ కోడ్లను ప్రవేశపెట్టడం ద్వారా కార్మికుల యొక్క హక్కులను కేంద్ర ప్రభుత్వం హరిస్తున్నదని విమర్శించారు .పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల యొక్క వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అసంఘటితరంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, భవనిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను భవనిర్మా కార్మికులకే ఖర్చు పెట్టేలా చట్టం రూపొందించాలని డిమాండ్ చేసారు.ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం నిర్వాహకులకు కనీస వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కే.గౌరీశ్వర రావు, అంగన్వాడి యూనియన్ నాయకులు సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



# ప్రిన్సిపాల్ మూకల పెంటయ్యకు ప్రభుత్వ సత్కారం





**విజయనగరం టౌన్, మే 15, మేజర్ న్యూస్:** పాఠశాల విద్యలో ఒక విద్యార్థి ప్రతిభకు మూల్యాంకనం.. ఆ విద్యార్థి పదో తరగతిలో సాధించిన ఉత్తీర్ణతే ప్రామాణికం. అటువంటి ఒకరిద్దరు విద్యార్థులు కాదు ఏకంగా ఆ స్కూల్ లో పదో తరగతి చదువుకున్న ప్రతీ విద్యార్థి ఉత్తీర్ణత సాధిస్తే, అది ఉత్తమ విద్యను అందించిన ఆ పాఠశాల గొప్పతనం. అక్కడ విద్యా బోధన చేసిన ఉపాధ్యాయుల అంకిత భావం. ఆ పాఠశాల విద్యా వ్యవస్థను సక్రమంగా నడిపించిన ప్రిన్సిపాల్ ధార్మనీకం. పదో తరగతి ఫలితాల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించి, రాష్ట్ర ప్రభుత్వంచే ఇలాంటి ఉన్నత ప్రశంసలు అందుకున్న ఆ పాఠశాల పేరు సాలూరు మహాత్మ జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ (ఎం జె ఏపీ బీసీ డబ్ల్యూ ఆర్ ఈ ఐ) . విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఎస్ సవిత చేతుల మీదుగా సత్కారం అందుకున్న ఆ ఉన్నత విద్యాలయం ప్రిన్సిపాల్ మూకల పెంటయ్య. రెసిడెన్షియల్ విద్యా వ్యవస్థలో ప్రిన్సిపాల్ మూకల పెంటయ్య మాష్టర్ ట్రాక్ రికార్డ్ రాష్ట్ర వ్యాప్తం. ప్రతీ ఏటా పదోతరగతి ఫలితాల్లో శత శాతం ఉత్తీర్ణత సాధిస్తూ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు, సత్కారాలు అందుకోవడం పెంటయ్య మాష్టర్ పరిపాటిగా వస్తోంది. గత ఏడాది ఇదే ప్రామాణికంలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతులుగా మీదుగా సత్కారం, ప్రశంసలు అందుకున్న పెంటయ్య మాష్టర్ ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లోనూ శత శాతం ఉత్తీర్ణతతో పాటు అత్యధిక మార్కులు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దారు. ఇందుకుగాను గురువారం విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో మహాత్మా జ్యోతి బా పూలే ఆంధ్రప్రదేశ్ వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖా మంత్రి ఎస్ సవిత చేతుల మీదుగా ప్రిన్సిపాల్ మూకల పెంటయ్య మాష్టర్ మరోసారి ఉన్నత సత్కారానికి అందుకున్నారు. బిసి వెల్ఫేర్ శాఖ కార్యదర్శి ఎస్ సత్య నారాయణ, బిసి వెల్ఫేర్ డైరెక్టర్ ఏ మల్లికార్జున, మహాత్మ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ విద్యా సొసైటీ కార్యదర్శి మాధవీలత గారు కార్యదర్శి హాజరైన ఈ ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో సాలూరు రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ మూకల పెంటయ్యతో పాటు, పదో తరగతిలో 588 అత్యుత్తమ మార్కులు సాధించిన మరడ గాయత్రి, 584 మార్కులు సాధించిన మరడాన భావన, 583 మార్కులు సాధించిన చొంగల వర్షిణిను ప్రభుత్వ పెద్దలు, అధికారులు సత్కరించి, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు, అవార్డులు అందించారు. తమ విద్యాలయానికి ప్రభుత్వ గుర్తింపును స్వాగతిస్తూ సాలూరు మహాత్మ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ స్కూల్ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## వైకాపాను వీడి జనసేన పార్టీలోకి

### ఎమ్మెల్యే మాధవి సమక్షంలో చేరిన ఎరుకొండకు చెందిన 20 కుటుంబాలు



**పూసపాటిరేగ, మే15, మేజర్ న్యూస్ :** మండలంలోని ఎరుకొండ పంచాయితీకి చెందిన 20 కుటుంబాలు వైకాపాను వీడి జనసేన పార్టీలో గురువారం చేరారు. భోగాపురం మండలం ముంగేరు లో జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో పార్టీలో చేరేందుకు బైకాపాకు చెందినవారు రాగా వారందరికీ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి సాదరంగా ఆహ్వానించి జనసేనపార్టీ కండువాలను కప్పారు. ఇందులో వార్డు సభ్యులు కూడా ఉన్నట్లు జనసేన పార్టీ వర్గాలు తెలిపాయి. ఎంపీపీ సిగ్మెంట్లో వైకాపాకు చెందినవారు రావడం వలన జనసేనపార్టీ మరింత బలపడుతుందన్న ఆశాభావాన్ని ఎమ్మెల్యే లోకం మాధవి వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తానన్న విశ్వాసాన్ని ఎమ్మెల్యే నాగ మాధవి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పతివాడ శ్రీనివాసరావు, జమరాజు తదితరులు పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్డు నుంచి బొబ్బిలి రోడ్డు వరకు ఆక్రమణల తొలగింపు





**రామభద్రపురం, మే 15 (మేజర్ న్యూస్):** మండల కేంద్రంలో బైపాస్ రోడ్డు నుంచి బొబ్బిలి రోడ్డు వరకు ఉన్న ఆక్రమణల తొలగింపు కార్యక్రమం రెండవరోజు గురువారం కూడా కొనసాగింది. ఆక్రమణలకు గురైన షాపులను పూర్తిగా తొలగించారు. తహసీల్దార్ ఆకుల సులోచనారాణి, సర్వేయర్ అక్కేన శ్రీనివాసరావు ఈ తొలగింపు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అయితే ఎన్నో దశాబ్దాల నుంచి ఈ రోడ్డు ఆక్రమణకు గురవ్వడంతో ట్రాఫిక్కు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇన్నాళ్లకు ఈ ఆక్రమణల తొలగింపు చేపట్టడంతో పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బొబ్బిలి రూరల్ సీఐ కే. నారాయణరావు ప్రత్యేక దృష్టిసారించి ఈ ఆక్రమణలను తొలగించడంలో కృతాకృత్యులయ్యారు

## ఘనంగా శ్రీఅనగా దేవి సహిత జైగురుదత్త హెూమములు



**గరుగుబిల్లి, మే 15,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీషిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతసేవ, కాకడ హారతి,తదితరపూజ కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా శ్రీషిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు, అభిషేకములు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీఅనగా దేవి సహిత జైగురు దత్తహెూమంలు కార్యక్రమ మును వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగకర్త, అసంఖ్యాక దేవాల యాల ప్రతిష్టాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో పలు నిర్వహించారు. ఈమేరకు పూజా కార్య క్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదంను అందజేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ఉప కార చారిటబుల్ ట్రస్ట్ అధినేత మరియు, ఎస్ ఎస్ ఎల్ వి ఎస్ క్రియేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కంచర్ల అచ్యుతరావు సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్నప్రసాదంను స్వీకరించారు.

## స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీచేసిన జిల్లా మలేరియా కన్సల్టెంట్ రామచంద్రుడు



**కురుపాం, మే 15,మేజర్ న్యూస్:** మొండెంఖల్ లో జిల్లా మలేరియా కన్సల్టెంట్ రామచంద్రుడు పర్యటన అనంతరం మాట్లాడుతూ దోమల నివారణకు చేపడుతున్న ఐఆర్ఎస్ స్ప్రేయింగ్ గ్రామాల్లో పూర్తి స్థాయిలో జరిగేలా స్ప్రేయింగ్ చేయాలి అన్నారు. అలాగే ప్రతీ ఇంటికి లోపల భాగంలో ఏవైనా వస్తువులు ఉంటే వాటిపై టార్పన్ కప్పాలిఅని అన్నారు.స్ప్రేయింగ్ జరగబోయే గ్రామాలను సబ్ యూనిట్ అధికారులు ముందస్తుగా తెలియజేసి కచ్చితంగా నిర్వహించాలని, క్షేత్ర స్థాయిలో ఫీవర్ సర్వే పక్కగా చేపట్టి జ్వరాలు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటింటికి దోమల మందు పిచికారీ చేస్తున్న తీరును గమనించారు .స్ప్రే చేసిన ఇళ్లకు మార్కింగ్(ఎండార్స్మెంట్) పక్కాగా ఉండాలన్నారు. స్ప్రే చేస్తున్న సిబ్బంది మాస్క్,కళ్లజోళ్ళు,చేతి తొడుగులు తప్పక ధరించాలన్నారు. స్ప్రేయింగ్ అయిపోయిన అనంతరం స్ప్రేయింగ్ చేసే పరికరాలని బాగా సుబ్రపరచి తర్వాత రోజు తీసుకువెళ్లాలి అన్నారు. ఐఆర్ఎస్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రజ్ఞ,హెల్త్ సూపర్వైజర్లు భారతి, నాగేశ్వరరావు. హెల్త్ అసిస్టెంట్ జె. తిరుపతిరావు, ఏ.ఎన్.ఎం. జ్యోతి, ఆశా కార్యకర్తలు, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాల్లో రేషన్ కార్డు సేవలు

**బాడంగి, మే 15, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మరింత సులభతరంగా, వేగవంతంగా సేవలందించేందుకు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని గ్రామ సచివాలయాల ద్వారా రేషన్ కార్డు సంబంధిత సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ సేవలు ఈ నెల 7వ తేదీ నుంచి అమలులోకి వచ్చింది దీనిని అర్హులైన వారంతా సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ కె.సుధాకర్ తెలిపారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు మాత్రమే కొత్త కార్డు జారీ చేయబడుతుంది. ఇప్పటికే కార్డు కలిగిన వారికి ఈ సేవ వర్తించదు అని వివాహం, జననం వంటి సందర్భాలలో కొత్త కుటుంబ సభ్యులను రేషన్ కార్డులో చేర్చే అవకాశం ఉంది అని మృతి, వేరే ప్రాంతానికి మారడం వంటి సందర్భాల్లో కుటుంబ సభ్యులను తొలగించవచ్చుని పెద్ద కుటుంబాలు లో వివాహాలు జరిగి వేరువేరుగా జీవనం కొనసాగించినప్పుడు చిన్న కుటుంబాలుగా విభజించుకునే అవకాశం.భర్త మృతిచెందిన తరువాత భార్య పిల్లలతో కలసి వేరు కార్డు పొందవచ్చు. విడాకుల తరువాత పిల్లలు ఉన్న మహిళకు ప్రత్యేకంగా కార్డు.పిల్లలు లేని వితంతువులకు. పెద్ద కుటుంబాలలో 50 ఏళ్లు పైబడిన అవివాహితులకు వేరు కార్డు అవకాశం.వివాహానంతరం విడిగా జీవించు దంపతులకు ప్రత్యేక కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు అని ఆయన అన్నారు తద్వారా ప్రజలు ఇకపై తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో తమ రేషన్ కార్డు సమస్యలకు పరిష్కారం పొందగలుగుతారని. గ్రామ సచివాలయాల ద్వారా సేవల వినియోగం వల్ల పారదర్శకత, వేగం, ప్రజల నమ్మకాన్ని పెంపొందించనున్నట్లు ఆయన తెలిపారు.

## టి డి ఆర్ బాండ్లు వద్దు నగదు రూపంలో ఇవ్వాలి : సిపిఎం



**అచ్చుతాపురం, మే 15, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం నుండి అనకాపల్లి రోడ్డు విస్తరణ బాధితులకు టీడీఆర్ బాండ్లు వద్దని గతంలో నిర్ణయించిన ప్రకారం నగదు రూపంలో ఇవ్వాలని లోకేష్ రోడ్డు శంకుస్థాపన సందర్భంగా నిర్వాసితులు సంఘం, సిపిఎం వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈరోజు అచ్యుతాపురం తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ శ్యామ్ కార్యాలయానికి పిలిపించి వివరణ తీసుకున్నారు ఎట్టి పరిస్థితుల్లో టీడీఆర్ బాండ్లు నిర్వాసితులు తీసుకోరని గతంలో నిర్ణయించిన ప్రకారం నగదు చెల్లించిన తర్వాతే రోడ్డు పనులు ప్రారంభించాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది.

## 18న విజయనగరంలో కలేకూరి వర్ధంతి




**దేవరాపల్లి, మే 15, మేజర్‌న్యూస్:** ప్రజాకవి, సినీగేయ రచయిత. అనువాదకుడు. వక్త, దళిత ఉద్యమ కారులు కలేకూరి ప్రసాద్ వర్ధంతిని ఈనెల 18న విజయనగరంలో నిర్వహించనున్నట్లు ఏపీ బహుజన కళామండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆతవ ఉదయభాస్కర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కాటపల్లి అప్పారావు గురువారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. విజయనగరం జిల్లా కేంద్రంలోని జి.ఎస్.ఆర్. హోటల్ లో ఉదయం 10 గంలకు కలేకూరి వర్ధంతి కార్యక్రమం జరుగుతుందన్నారు. మార్క్సిస్టు ఉద్యమాలలో పనిచేసి దళిత మహాసభ ఉద్యమ నేపథ్యంలో దళిత సాహిత్య ఉద్యమానికి బాటలు వేసిన కవి కలేకూరి అన్నారు. ఈ సభకు బహుజన మేధావులు శివశంకర్, గురాన అయ్యలు, గంటాన అప్పారావు, ఆడాడ మోహన్ రావు వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. పూలే అంబేద్కర్ వాదులంతా ఈ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఉదయ్ భాస్కర్, అప్పారావు కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా బహుజన కళా మండలి సభ్యులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతుందన్నారు.

## నేడు పలు గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం



**దేవరాపల్లి, మే 15, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవరాపల్లి, బి. కింతాడ, వేచలం సబ్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ శాఖ ఏఈ కర్రి శంకర్రావు గురువారం స్థానిక విలేకరులకు తెలిపారు. దేవరాపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని 11 కె వి పెనకోట లైన్ మరమ్మత్తు పనులు జరుగుతున్న కారణంగా శ్రీరాంపురం, పెదగంగవరం, వాలాబు, జీనబాడు, పెదకోట, పినకోట, కివర్ల, జాలాద గ్రామాలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామన్నారు. అలాగే బి.కింతాడ సబ్ స్టేషన్ పరిధిలో జగన్నాథపురం, గవరవరం, కొత్తపెంట ములకలాపల్లి గ్రామాల్లో రెండు గంటల పాటు ఉదయం 10 నుంచి 12 వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఈ గ్రామాల ప్రజలు గమనించి సహకరించగలరని విద్యుత్ శాఖ ఏఈ శంకర్రావు కోరారు.

## దుర్గాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎలమంచిలి ఎమ్మెల్యే



**అచ్చుతాపురం, మే 15, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా రాంబిల్లి వాడ నరసాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ దుర్గలమ్మ తల్లిని దర్శించుకున్న యలమం చిలి శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్, ఆలయ కమిటీ వారు ఆహ్వానించి అర్చకులుచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ.గ్రామ ప్రజలు పెద్దలు యువకులు జనసేన టిడిపి బిజెపి నాయకులు తదిరులు పాల్గొన్నారు.

## బి.కింతాడ దుర్గాదేవి ఆలయానికి డ్రమ్స్ విరాళం




**దేవరాపల్లి, మే 15, మేజర్‌న్యూస్:** మండలంలోని బోయిల కింతాడ గ్రామ దుర్గాదేవి ఆలయానికి డ్రమ్స్ విరాళంగా అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ములకలాపల్లి గ్రామానికి చెందిన చామంతుల లక్ష్మణరావు (ఉపాధ్యాయుడు) తాతబాబు (సీఐ) వారి ఆర్థిక సాయంతో విరాళంగా ఇవ్వడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. వారు కొనుగోలు చేసిన డ్రమ్స్ ను దుర్గాదేవి ఆలయం వద్ద గ్రామ ప్రజలు సమక్షంలో గురువారం అందించారు. వారిని తెలుగు రైతు ఆర్గనైజింగ్ కార్యదర్శి కడిమి నాగేశ్వరరావు సన్మానం చేసి వారి కుటుంబానికి అమ్మవారు ఆశీర్వాదం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ స్మార్ట్ సిటీస్ ఎం ఐ జి పై సెక్రటరీలకు అవగాహన సదస్సు




**నర్సీపట్నం, మే 15, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఉషశ్రీ ఆధ్వర్యంలో బుధవారం సెక్రటరీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అడ్డూరు నందు ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్షిప్ ఎంఐజి లేఔట్ మరియు ఓ బి పి ఎస్ అనుమతులు పై వి ఎం ఆర్ డి ఏ అధికారులు తో నర్సీపట్నం మరియు నాతవరం ఎంపీడీఓ ఆఫీస్ లో ఎంపీడీఓ ఉషాశ్రీ ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీ లు తో అవగాహన సదస్సు జరిగినది. ఈ సమావేశంలో విఎమ్ఆర్డిఏ ద్వారా ఎన్టీఆర్ టౌన్షిప్ నియమ నిబంధనలు అనుసరించాల్సిన విధానాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో టౌన్ ప్లానింగ్ ఆఫీర్ అరుణ వల్లి, అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ డి శ్రీనివాస్, జె పి ఓ సునీత, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేడు తట్టబంద సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం



**రావికమతం, మే 15, మేజర్‌న్యూస్:** తట్టబంద సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగు తుందని ఈపీడీసీఎల్ నర్సీపట్నం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏవి ఎన్ అప్పారావు గురువారం తెలిపారు. రాజాం నుంచి రావికమతం వరకు ఉన్న 33 కెవి విద్యుత్ లైన్ ను తాకుతున్న చెట్ల కొమ్మలను శుక్రవారం తొలగించనున్నామన్నారు. ఈ కారణంగా త ట్టబంద సబ్ స్టేషన్ పరిధిలో గుడిప, గొంప, తట్టబంద తదితర గ్రామాలలో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నామన్నారు. ఈ అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## అచ్యుతాపురంలో తెలుగు చందస్సుపై అవగాహన సదస్సు

**- వేసవి శిబిరాల్లో భాగంగా గ్రంథాలయంలో శిక్షణ కార్యక్రమం**



**అచ్యుతాపురం, మే 15, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం శాఖ గ్రంథాలయంలో గురువారం ఓరియంటేషన్ కార్యక్రమంలో భాగంగా "తెలుగు చందస్సు" పై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా అచ్యుత స్కూల్ తెలుగు లెక్చరర్ ఆర్. సత్యనారాయణ హాజరై విద్యార్థులకు చందస్సుపై విలువైన శిక్షణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ, తెలుగు భాషలోని పొట్టి అక్షరాలు, పొడుగు అక్షరాల మధ్య ఉన్న తేడాలు, వాటి వల్ల పదాల భావంలో వచ్చే మార్పులు గురించి వివరించారు. ప్రతి అక్షరానికి వత్తులు, దీర్ఘాలు ఉండే విధానాన్ని స్పష్టంగా వివరించారు. "తెలుగు భాష ఆంగ్ల భాషకన్నా కష్టతరమైనదే కాక అరుదైనదీ కూడా," అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో భాషాపట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు, సాహిత్యంలో చందస్సు ప్రాముఖ్యతను చాటి చెప్పింది. కార్యక్రమ ముగింపులో గ్రంథాలయాధికారి డి. కోటేశ్వరరావు విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

## 19న దేవరాపల్లి వైస్ ఎంపీపీ ఎన్నిక



**దేవరాపల్లి, మే 15, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ వైస్ ఎంపీపీ ఎన్నిక ప్రక్రియను ఈ నెల 19న పకడ్బందీగా నిర్వహించ నున్నట్లు స్థానిక ఎంపీడీవో ఎం.వి సువర్ణరాజు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ఈ నెల 12న షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. ఈ నేపథ్యంలోనే మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, కోఆప్షన్ సభ్యులకు, ఎమ్మెల్యే, ఎంపీకు ఇప్పటికే సమాచారం అందించామన్నారు. 19న ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహించి చేతులు ఎత్తే పద్ధతిలో వైస్ ఎంపీపీ ఎన్నిక నిర్వహించి, ఫలితాన్ని వెంటనే ప్రకటిస్తామన్నారు. గతంలో వైస్ ఎంపీపీ-1గా ఎన్నికైన చింతల బుల్లిలక్ష్మి ఇటీవల నిర్వహించిన మండల పరిషత్ అధ్యక్ష ఉప ఎన్నికలో ఎంపీపీగా గెలుపొందారు. దీంతో వైస్ ఎంపీపీ -1 స్థానం ఖాళీ కావడంతో ఎన్నిక నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. కాగా ఈ ఎన్నికకు ప్రిసైడింగ్ అధికారిగా మండల ప్రత్యేక అధికారి ఎస్.మంజులవాణిని నియమించినట్లు ఎంపీడీవో తెలిపారు.

## పిడుగు పడి పాడి ఆవు మృతి



**రావికమతం, మే 15, మేజర్‌న్యూస్:** మండలంలో మట్టవాని పాలెం గ్రామంలో గురువారం పిడుగు పడి పాడి ఆవు మృతి చెందిన దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మై చర్ల విశ్వనాథం నకు చెందిన పాడి ఆవు మృతి చెందింది. సాయంత్రం మెరుపులు పిడుగులతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షంతో తన పాడి ఆవును చూసుకునేందుకు విశ్వనాథం పశువుల షెడ్డుకు వెళ్లారు . అప్పటికే ఆవు విగత జీవిగా పడి ఉంది. షెడ్డు కూడా పాక్షికంగా దెబ్బతింది. పాలు అమ్ముకోవడమే జీవనాధారం అయిన విశ్వనాథం ఊహించని ఈ ప్రమాదానికి కళ్ళనీళ్ళ పర్యంతమయ్యారు.

## పాలిసెట్ ఫలితాలలో ప్రతిభ..



నరసన్నపేట, మే 15, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణంలోని విజ్ఞాన విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు పాలిసెట్ ప్రవేశ పరీక్షా ఫలితాలలో తమ సత్తా చాటారు. వి. సాయి తేజ 926 ర్యాంక్, ఎం. చరిష్మా 1345, సాధించారు. ఏపీఆర్జేసీ ఫలితాలలో వై ద్రాక్షాయిని 550 ర్యాంక్, కె. రాకేష్- 1721 సాధించారు. రాష్ట్రస్థాయి ఫలితాలలో చక్కని ప్రతిభ చూపిన వీరిని పాఠశాల యాజమాన్యం, కె. రామకృష్ణ, పి. సత్యం, బి. నారాయణరావు, ఐ రవికుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

## పిసిరిమామిడి అంగన్వాడి నియామకాల గ్రీవెన్స్ / ఫిర్యాదుల పై విచారణ

**- సమగ్ర విచారణ నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తాం**

**- విచారణాధికారి ఏ. లక్ష్మీదేవి**



చింతపల్లి, మే 15, మేజర్‌న్యూస్: పిసిరి మామిడి గ్రామ అంగన్వాడి ఆయా నియామ కాలపై అందిన గ్రీవెన్స్/ఫిర్యాదుల మేరకు విచారణ చేపట్టినట్లు విచారణాధికారి , గూడెం కొత్త వీధి సి డి పి ఓ ఏ లక్ష్మీదేవి తెలిపారు. చింతపల్లి ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ పరిధిలోనీ ఖాళీ పోస్టులు భర్తీ కై ప్రకటన జారీ అయిన విషయం తెలిసిందే.ఇందులో భాగంగా చింతపల్లి మండలం లోతుగెడ్డ పంచాయతీ పిసిరి మామిడి గ్రామ అంగన్వాడి ఆయా, నియామకాలకు సంబంధించిన విషయమై, గ్రీవెన్స్/ఫిర్యాదులు అందిన నేపథ్యంలో బుధవారం విచారణ చేపట్టినప్పటికీ, ఫిర్యాదుదారు,విచారణకు హాజరుకాకపోవడం తో, తర్వాత రోజైనా గురువారం చింతపల్లి ఐ సి డి ఎస్. సి డి పి ఓ. జి వి రమణ (రమణి) సూపర్ వైజర్ లు గ్రామస్తుల సమక్షంలో విచారణ చేపట్టి నట్లు ఆమె తెలిపారు. అంగ న్వాడి ఆయా పోస్టుల ఎంపిక ప్రక్రియ ,ప్రభుత్వ నిబంధనల మేరకు నియామకాల ప్రక్రియ చేపట్టడం జరిగిందని, గ్రామస్తు లకు వివరించ డం జరిగిందన్నారు. అంతే కాకుండా ఎంపి క ప్రక్రియ పూర్తిగా పారదర్శ కంగా జరిగిందని వివరించిన ట్లు ఆమె తెలిపారు. ఈ నేపథ్యం లో పిసిరిమామిడి గ్రామ అంగన్వాడి ఆయా పోస్ట్ లపై అందిన గ్రీవెన్స్/ఫిర్యాదుల పై సమగ్ర విచారణ నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు (పి డి) సమర్పించనున్నట్లు విచార ణాధికారి లక్ష్మీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ లు అప్పల నరసమ్మ, గౌహ రున్నిసా తో పాటు గ్రామస్తు లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చిన్న శ్రీను



పద్మనాభం, మే 15, మేజర్‌న్యూస్: పద్మనాభం మండలంలోని భీమిలి నియోజకవర్గం వైయస్ఆర్సీపీ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పలు శుభకార్యాలకు హాజరవడం జరిగినది. విలాస్ ఖాన్ పాలెం గ్రామానికి చెందిన ప్రజాశక్తి రిపోర్టర్ కంటుబోతు సత్యనారాయణ కుమారుడు సురేష్ వివాహానికి మరియు రేవిడి ఎంపీటీసీ శీర సూరప్పడు సోదరుడు హరీష్ వివాహ శుభకార్యాలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంటుబోతు రాంబాబు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు కోరాడ లక్ష్మణరావు , ప్రజా ప్రతినిధులు, నాయకులు, సర్పంచులు,ఎంపీటీసీలు మరియు తదితరులు హాజరవడం జరిగింది.

## నేడు జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ

**- జిల్లా మలేరియా అధికారి సత్యనారాయణ**

శ్రీకాకుళం, మే 15, మేజర్‌న్యూస్: నేడుజాతీయ డెంగ్యూ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు జిల్లా మలేరియా అధికారి పి. వి. సత్యనారాయణ గ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ డెంగ్యు దినోత్సవం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరుపబడునని, దేశంలో 2010 నుండి ప్రతి సంవత్సరం మే 16ను జాతీయ డెంగ్యూ దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సారధ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని డా. కె. అనిత, జిల్లా మలేరియా అధికారి పి.వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుపుకుంటామన్నారు. ఈ ర్యాలీ DMHO కార్యాలయం నుండి ఉదయం 9 గంటలకు ప్రారంభించి సెవెన్ రోడ్ జంక్షన్ వరకు వెళ్లి అక్కడ డెంగ్యూ నివారణ గురించి ప్రతిజ్ఞ చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ పిహెచ్ సి లోని ఎఎన్ఎం, ఆషా, మునిసిపల్ పబ్లిక్ హెల్త్ స్టాఫ్ DMHO సిబ్బంది, NVBDCP సిబ్బంది పాల్గొంటారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కంటైనర్ అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జయకృష్ణ



సీతంపేట, మే 15, మేజర్‌న్యూస్: ఒభామిని మండలం గుడ్డగూడ గ్రామం నందు నూతనంగా ఏర్పాటు చేయబడ్డ కంటైనర్ అంగన్వాడీ కేంద్రాన్ని పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నిమ్మక జయక్రిష్ణ గురువారం ప్రారంభించారుఈ కార్యక్రమంలో సిడిపి శాంతి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి. రవి నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎం. జగదీశ్వర రావు, మాజీ ఎంపీపీ భూపతి ఆనందరావు, జిసిసి రాష్ట్ర డైరెక్టర్ నిమ్మల నిబ్రహం,అంపిలి కేశవరావు, జనసేన పార్టీ అధ్యక్షులు రుంకు కిరణ్ కుమార్, ఉష గారు, పాశర్ల నాగేశ్వరావు,రాజు, బిడ్డిక ప్రసాద్, పిన్నింటి సురేష్, లోపింటి రాజేష్, కోరాడ రాజేష్, తిరుపతి గారు , భామిని మండల వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాడేరు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**- విలేకరులతో మాట్లాడుతున్న ఆదివాసి నేతలు**



అరకులోయ, మే 15,మేజర్‌న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో ఈనెల 16వ తేదీ శుక్రవారం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేయాలని ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ నాయకులు మొర్దాన్.రమేష్ కుమార్,కొర్రా.శ్యామ్, కిల్లో. దాసు,అడకట్ల.అభి,గుజ్జెల. సురేష్ కోరారు. స్థానిక ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయ భవనంలో ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ ముద్రించిన కరపత్రాలు, గోడపత్రికలను నాయకులు గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ యువతీ,యువకులకు ఉద్యోగ నియామకాల్లో తీవ్ర అన్యాయం జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహిస్తున్నామన్నారు.ఈ మేరకు రాష్ట్రస్థాయి సదస్సులో ఆదివాసీ ఉద్యోగ, ఉపాధ్యాయులు,విద్యార్థి సంఘాలు,మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఆదివాసులు తప్పనిసరిగా హాజరై జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ సదస్సులో సుదీర్ఘ చర్చలు జరిగినా అనంతరం భవిష్యత్తులో చేపట్టబోయే పోరాటంపై కార్యాచరణ పథకాన్ని రూపొందిస్తామని రమేష్ కుమార్,శ్యామ్,దాసు అభి,సురేష్ తెలిపారు.

## ఎ పి ఆర్ డీ సి ఎంట్రన్స్ లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు







కొత్తూరు, మే 15, మేజర్‌న్యూస్: ప్రభుత్వ రెసిడెన్సియల్ డిగ్రీ కళాశాల చేరికకు నిర్వహించిన ఎంట్రన్స్ పరీక్ష లో కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం సి ఇ సి విద్యార్థి ఉమ్మడి శెట్టి చంటి (48)వ ర్యాంక్, శ్రీనివాస జెన్నా కు 52వ ర్యాంక్,ద్వితీయ సంవత్సరం (ఓ ఎ యస్ )విద్యార్థి కోడూరు శ్రీహరి కి 90 రాష్ట్ర స్థాయి ర్యాంక్ లు సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ గణపతి ధనుంజయ రావు,మరియు అధ్యాపకులు, అధ్యాప కేతర సిబ్బంది అభినందించారు.

## నేడు వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ

ఆమదాలవలస, మే 15, మేజర్‌న్యూస్: ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారంఉదయం వ్యక్తిగత రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే,పియుసి చైర్మన్ కూన రవికుమార్ ప్రారంభిస్తారని మండల వ్యవసాయ అధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు అవసరమైన యంత్రాలను ప్రభుత్వం రాయితీపై అందజేస్తుందన్నారు. వీటికి దరఖాస్తు చేసుకున్న రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రైతులు హాజరు కావాలన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలపై సమర శంఖం పూరించాలి

**- సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షుడు చిన్నయ్య పడాల్**



చింతపల్లి, మే 15, మేజర్‌న్యూస్: కార్మికులందరూ ఈ నెల 20 తేదీన జరిగే దేశ వ్యా ప్త కార్మిక సమ్మెలో పాల్గొని, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తు న్న, కార్మిక వ్యతిరేక విధానా లపై సమర శంఖం పూరించా లంటూ సిఐటియు, అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. చింతపల్లి మండలం లోని ఆచార్య ఎన్జీ రంగా యూని వర్సిటీ కార్మికులకు. మరియు ఏరియా ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ కార్మికులు, ఈనెల 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిద్ధం కావాలని కర పత్రాలు తో పాటు సీఐటీయూ రాష్ట్ర కమిటీ ముద్రించిన లేబర్ కోడ్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భం గా చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం సిద్ధించి న నాటి నుంచి నేటి వరకు దశాబ్దాలు గాపోరాడి సాధించు కున్న కార్మిక చట్టాలను దేశ పార్ల మెంటు లో నాలుగు నిమిషాలు కూడా చర్చించ కుండా పార్లమెంటు ఆమోదానికి పంపిం చడం పై ఆయన విమర్శించారు. అసలు ఈ నాలుగు లేబర్ కోడ్ లలో వివరాలను పరిశీలిస్తే, సంఘం పెట్టుకొనే హక్కు లేకుండా నిట్ట నిలువునా చట్టాన్ని రద్దు చేశా రని,. ఉద్యోగ భద్రత అడిగే హక్కు, కనీసం వేతనాలు పెంచుకునే హక్కు, పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయమనే హక్కు, సమ్మె చేసే హక్కు ఇవన్నీ కార్మికుల కు సాధించు కున్న హక్కులన్నీ పార్లమెంటు సాక్షి గా వీటిని తొలగిం చడం జరిగిందని అన్నారు కార్మికులను కట్టు బానిసలుగా మార్చే, ఈ లేబర్ కోడ్లను రద్దు చేయా లని దేశ వ్యాప్తంగా, కార్మిక వర్గం సంఘటితమవుతుందన్నారు. ఎక్కడ పని చేసిన కార్మికుడైన, 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పై ఉద్య మించా లని ఈ సంద ర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నుంచి ఎస్. కె రహిమాన్. అర్జున్, పార్వతమ్మ సతీష్, రాము. ఏరియా ఆసుపత్రి నుంచి సెక్యూరిటీ, పారి శుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసీ లో ఉచిత డిఎస్సీ శిక్షణ



**అక్కయ్యపాలెం, మే 15, మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ (ఏఎంసీ )ఆధ్వర్యంలో ఉచిత డిఎస్సీ శిక్షణ ప్రారంభమైంది .సుమారు 100 మంది మొదటి రోజు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షులుబొడ్డు కళ్యాణ్ రావు, ప్రధాన కార్యదర్శి జె వి ప్రభాకర్ , విజ్ఞాన కేంద్రం వైస్ చైర్మన్ డి. అచ్చం నాయుడు , డైరెక్టర్ ఆర్ శంకర్ మరియు వైస్ ప్రెసిడెంట్ ఎం చంటి, బి గౌతమ్ బాబు జాయింట్ సెక్రెటరీ మరియు ఫ్యాకల్టీ పి రవికుమార్ పాల్గొన్నారు. ఇది మరో వారం రోజులు పాటు కొనసాగుతుందని ,కాబట్టి స్టూడెంట్స్ ఎవరైనా ఉంటే సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఏఎంసీ కమిటీ కోరుతున్నట్లు జెవి ప్రభాకర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## దేశ వ్యాప్త సమ్మె ప్రచారం



**గాజువాక , మే 15, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు మే 20 న దేశ వ్యాప్త సమ్మె కు పిలుపు నిచ్చాయి. దేశ వ్యాప్త సమ్మె లో సంఘటిత , అసంఘటిత రంగ కార్మికులు పాల్గొనాలని ఏ. ఐ.టి.యూ సి జిల్లా కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ పిలుపు నిచ్చారు . ఈ మేరకు గురువారం కొత్త గాజువాక కూడలి లో సమ్మె ప్రచారాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో నాయకులు జి. ఆనంద్ , కె. అచ్యుత రావు, పెద పూడి దుర్గా రావు తదితరులు పాల్గొన్నారు.

## 65వ వార్డు అధ్యక్షునిగా రట్టివాసు



**పెదగంట్యాడ, మే 15, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గాజువాక నియోజకవర్గం పరిశీలకులు ఎం వి ఎస్ చౌదరి సమక్షంలో 65వ వార్డు తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ నియమించడం జరిగింది. 65 వార్డ్ అధ్యక్షులుగా రట్టి వాసు,ఉపాధ్యక్షులుగా పోతిన వెంకటేశ్వరరావు,వార్డు ప్రధాన కార్యదర్శిగా యాదగిరి ప్రసాదు, క్లస్టర్ ఇన్చార్జి గా దాట్ల శ్రీనివాసరావు, కోశాధికారిగా సింగంపల్లి దేముడు లను వార్డ్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఎన్నుకోవడం జరిగింది. వార్డ్ అధ్యక్షులు రట్టి వాసు మాట్లాడుతూ వార్డులో ఉన్న కుటుంబ సభ్యులందరికీ ఎంతో రుణపడి ఉంటాను అంటూ తనకు ఇచ్చిన అవకాశాన్ని పార్టీకి అంకితభావంతో పనిచేస్తానని పల్లా శ్రీనివాసరావు నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సీతానగరం, మే15, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా ట్రాన్స్ కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆదేశాల మేరకు మండలంలో బూర్జ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్వ హణ పనులు కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుం దని మండల విద్యుత్ శాఖ అసి స్టెంట్ ఇంజనీర్ పి శశిభూషణ రావు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ బూర్జ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గ్రామాల కు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒం టిగంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఆయా గ్రామాల పరిధిలో పలుచోట్ల వాలి పోయిన విద్యుత్తు స్తంభాలను సరి చేయడంతో పాటు, విద్యుత్తు సరఫరా చేస్తున్న విద్యుత్తు లైన్ లకు ఆనుకుని ఉన్న చెట్లు కొమ్మ లను తొలగించడం జరుగుతుం దన్నారు. నిర్వహణ పనులు కార ణంగా విద్యుత్తు సరఫరా నిలుపు దల చేయనున్న నేపథ్యంలో వినియోగ దారులు ఈవిషయంను గమనించాలని ఆయన కోరారు.

## సిబి ఎస్ ఈ ఫలితాలలో రవీంద్ర భారతి విద్యార్థులను అభినందించిన యాజమాన్యం




**అనందపురం, మే 15, మేజర్‌న్యూస్:** ఆనందపురం రవీంద్ర భారతి పాఠశాలలో సీబీఎస్ఈ ఫలితాలలో విద్యార్థులు విజయ ఢమాక మోగించారు. 500 మార్కులకు 489మార్కులు సాధించిన బి.మేఘ వర్షిని ప్రథమ స్థానంలో నిలిచిందని, 480మార్కులతో కె .ఉజ్వల్ సాయి ద్వితీయ స్థానములోను, 476 మార్కులతో కే తేజస్విని, 475 మార్కులతో వి షణ్ముఖ సాయి, 473 మార్కులతో పి శ్రీహర్షిత్, 470 మార్కులతో శ్రీదేవి,కె సింగరాజ్, 450 కి పైగా మార్కులను 12 మంది విద్యార్థులు సాధించారని 98 % తో పరీక్షా ఫలితాలలో అగ్రస్థానంలో నిలిచారని పాఠశాల చైర్మన్ ఎంఎస్ మణి పేర్కొన్నారు. విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారానే ఈ యొక్క ఉత్తీర్ణత, విజయాన్ని సాధించగలిగామన్నారు. విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందిస్తూ ఏర్పాటు చేసిన అభినందన సభలో నార్త్ఆంధ్ర జోనల్ ఇన్చార్జి ఎన్ వెంకటేష్, సీజియం జి ఆర్ వసంత, జిఎం కే.రమ్య,పాఠశాల డీన్ ఉమా మహేష్, ఏజీఎం రమణ పాల్గొని విద్యార్థులను పుష్పగుచ్చాలతో అభినందించారు.

## విశాఖ కేంద్రకారాగారంలో సెల్ ఫోన్స్ కలకలం




**ఆరిలోవ, మే 15, మేజర్‌న్యూస్:** విశాఖ కేంద్ర కారాగారంలో తనిఖీల్లో భాగంగా రెండు కీ ప్యాడ్ ఫోన్లు లభ్యమాయ్యాయి. భూమిలో ఇంకా ఎక్కడైనా ఫోన్స్ పాతి పెట్టారా అనే కోణంలో జైలు శాఖ డీజీ ఆదేశాల మేరకు కేంద్రకారాకారంలో అనుమానాస్పద ప్రాంతాలలో సుమారు రెండు అడుగుల మేర భూమిని తవ్వారు. దీనిలో భాగంగా కావేరి జిరాక్స్ లో రెండు అడుగుల లోతులో పాతిపెట్టిన రెండు కీప్యాడ్ సెల్ ఫోన్లు లబ్యామయ్యాయి. ఈ ఫోన్లు గత సంవత్సరం అక్టోబర్ లో పాతిపెట్టి ఉంటారని వాటిలో ఉన్న సిమ్ సిగ్నల్ ని బట్టి అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఉన్నతాధికారుల ఆదేశాలతో జైల్ సూపరిండెంట్ మహేష్ బాబు ఆధ్వర్యంలో భూమి లోపల కూడా తవ్వకాలు చేసి జల్లెడ పడుతున్నారు. ఈ క్రమంలో గతంలో పాతిపెట్టిన సెల్ ఫోన్లు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. తాజాగా దొరికిన రెండు కీప్యాడ్ ఫోన్స్ విషయమై స్థానిక ఆరిలోవ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సూపరిండెండెంట్ మహేష్ బాబు తెలిపారు.

## పద్మనాభంలో నాగు పాము కలకలం




**పద్మనాభం, మే 15, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండల కార్యాలయం పరిధిలో ఉన్న బైక్ మెకానిక్ రాజు షాప్ లో గురువారం నాగుపాము కలకలం సృష్టించింది. స్థానికంగా ఉన్న చుట్టుపక్కల ప్రజలు నాగుపామును చూసి ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఈ నాగుపామును చూసిన మెకానిక్ రాజు మద్ది గ్రామంలో పాములు పట్టేటటువంటి సంజీవరావుకు పిలువగా, సంఘటన స్థలానికి చేరుకున్న సంజీవరావు ఎంతో చాకచక్యంగా పామును పట్టుకోవడం జరిగింది. పాముని పట్టడంతో చుట్టుపక్కల ఉన్న స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు పట్టినటువంటి నాగుపామును దూరంగా ఉన్న కొండ ప్రాంతంలో విడిచిపెట్టారు.

# పాలిసెట్ లో సుమన్ ట్యుటోరియల్స్ స్టేట్ ర్యాంకుల ప్రభంజనం



**విశాఖపట్నం , మే 15, మేజర్‌న్యూస్:** నగరంలోని మురళినగర్ ఈస్ట్ ఆయ్యప్పనగర్ లో గల సుమన్ ట్యూటోరియల్స్ విద్యార్థులు పాలిసెట్ మెరిశారు. ఏటా మాదిరిగానే తమ సెంటర్ లో శిక్షణ పొందిన విద్యార్థులందరికీ నచ్చిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో నచ్చిన కోర్సు లో ప్రవేశాలు పొందొచ్చని సుమన్ ట్యుటోరియల్స్ అధినేత సుమన్ అన్నారు. బుధవారం విడుదల చేసిన ఫలితాలలో ర్యాంకులు సాధించిన విధ్యార్థిని, విధ్యార్థులకు సంస్థ ప్రాంగణంలో జరిగిన సక్సెస్ మీట్ కార్యక్రమంలో వ్యవస్థాపక చైర్మన్ ఆర్. సుమన్ ప్రకాశం రాష్ట్ర ర్యాంకుంలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఫలితాల్లో వరుసగా ఎన్. నవ్యశ్రీ 949, డి.కార్తీక్ 1860, ఎమ్ డి రియాజ్ 1865, డి. దీక్షితశ్రీ 3162, ఎ.భరత్ 3296, జె.నిస్సీజాయ్ 3313, వి. డిల్లేశ్వరి 3425, కె.రాధిక 3645, ఎన్.సందీప్ 7152, జి.భగవాన్ 7179, జి. లీలాధర్ 8123, కె.సాత్విక 8605, కె.హృతిక్ రాజ్ 11309 రాష్ట్ర స్థాయి ర్యాంకులతోపాటు ఉత్తమ ర్యాంకులు సాధించి విజయకేతనం ఎగురవేశారన్నారు. ఫ్యాకల్టీ మ్యాథ్స్ కు బాబురావు, దేవరాజ్,క్రిష్ణ ఫిజిక్స్ కు శాస్త్రి, సుబ్రహ్మణ్యం, అవినాష్, సుమన్ శిక్షణతో ఈ కోచింగ్ సెంటర్ నుండి 62 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాలిసెట్ పరీక్షకు హాజరుకాగా అందరికీ మంచి ఇంజనీరింగ్ కోర్సుల్లో సీట్లు వస్తాయన్నారు. సంస్థ డైరెక్టర్ బాబురావు, ప్రిన్సిపాల్ దేవరాజు, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యాజమాన్య నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం తీవ్రతరం చేస్తాం

**ఉక్కునగరం, గాజువాక మే 15, మేజర్‌న్యూస్:** విశాఖ స్టీల్ యాజమాన్యం నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం తీవ్రతరం చేస్తామని రాష్ట్ర సిఐటియు ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు హెచ్చరించారు. గురువారం స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో స్టీల్ సిఐటియు వర్కింగ్ కమిటీ సమావేశం ఉక్కునగరం సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర సిఐటియు ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ విశాఖ స్టీల్ యాజమాన్యం ఏకపక్ష నిర్ణయాలతో కార్మిక హక్కులపై నిరంకుశంక నిర్బద్దాన్ని ప్రయోగిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ను అమ్మాలని నిర్ణయించినప్పటికీ గడచిన నాలుగు సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నామని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ పోరాట ఫలితంగానే ప్రభుత్వం నేడు 11400 కోట్ల రూపాయలు ప్యాకేజీ రూపంలో ప్రకటించిందని ఆయన అన్నారు. దానిలో ఒక పైసా కూడా స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి గానీ, కార్మికుల జీతభత్యాలకు గాని వినియోగించారా అని ఆయన ప్రశ్నించారు. ఈ సమయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మరింత క్రూరంగా దేశంలోని కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని చైతన్య పరచవలసిన బాధ్యత కార్మిక సంఘాలపై ఉందని ఆయన అన్నారు. ఈ గురుతర బాధ్యతను నిర్వహించారనే సాకుతో నేడు స్టీల్ యాజమాన్యం సాధారణ కార్మికులు మరియు కార్మిక నాయకులకు తప్పుడు పద్ధతిలో సస్పెన్షన్, షోకాస్ నోటీసులు ఇవ్వడాన్ని ఆయన తప్పు పట్టారు. ఈ చర్యలతో కార్మిక వర్గాన్ని అణిచివేయాలని భ్రమిస్తోందని దాన్ని తనాతనకలు చేస్తూ కార్మిక వర్గం మరింత ఐక్యంగా యాజమాన్య విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమం తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు.

స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్ మాట్లాడుతూ స్టీల్ ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా యాజమాన్యానికి సహకరిస్తూ నేటి వరకు పోరాటాలు నిర్వహించామని ఆయన అన్నారు. దీనిని యాజమాన్యం అలుసుగా తీసుకొని కార్మిక వర్గాన్ని అణిచివేయడం కోసం వక్ర బుద్ధిని ప్రదర్శిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కార్మిక వర్గ ఐక్యతను దెబ్బతీసే విధంగా అనేక కుయుక్తులను కుతంత్రాలను యాజమాన్యం అనుసరిస్తుందని దానికి లొంగకుండా కార్మిక వర్గం ఐక్యంగా మరింత సమరశీల పోరాటాలను చేయడానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ యాజమాన్యం అవినీతి అక్రమాలతో ప్లాంటును నాశనం చేయాలని చూస్తోందని దీనికి వ్యతిరేకంగా




ప్లాంటును రక్షించుకోవడం కోసం విశాఖ స్టీల్ ప్లాంట్ లో మే 20వ తారీకు పెద్ద ఎత్తున సమ్మె చేయాలని ఆయన అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని.

సస్పెన్షన్లు, షోకాస్ నోటీసులు తక్షణం ఉపసంహరించుకోవాలని.

కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపు ఆపాలని.

స్టీల్ ప్లాంట్ పూర్తిస్థాయి ఉత్పత్తి చేయాలని అనే ప్రధాన డిమాండ్లతో సమ్మె జరుగుతోందని ఆయన వివరించారు. దీనిలో భాగంగా 16 నుంచి 19 వరకు డిమాండ్ బ్యాడ్జీలతో విధులకు హాజరు కావాలని, 16వ తారీకు బాల చెరువు గేట్ దగ్గర, 17వ తారీకు మెయిన్ గేట్ వద్ద, 18 వ తారీకు నిర్వాసిత గ్రామాలు మరియు ఉక్కునగరంలో సమ్మె ప్రాధాన్యతను వివరిస్తూ పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని, 19 వ తారీకు సాయంత్రం 5:30 గంటలకు జాతీయ కార్మిక సంఘాల ప్రతినిధులతో బహిరంగ సభ నిర్వహిస్తామని ఆయన అన్నారు. దీనిలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఈ సమావేశానికి స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో స్టీల్ సిఐటియు నాయకులు పి శ్రీనివాసరాజు, బి అప్పారావు, టి వి కె రాజు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు మరియు వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భారత్ గౌరవ్ టూరిస్ట్ ట్రైన్ యాత్ర వినియోగించుకొండి

### : కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్

**పాడేరు మే 15, మేజర్‌న్యూస్:** ఇండియన్ రైల్వే కేటరింగ్,టూరిజం (sIRCTC) వాళ్ళ చే "భారత్ గౌరవ్ ట్రైన్ యాత్ర" పేరిట వేసవి కి ప్రత్యేక టూరిస్ట్ రైల్ టూర్ ప్యాకేజిలు నిర్వహిస్తునట్లు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.



అయన మాట్లాడుతూ ఈ ప్యాకేజిలు ద్వారా మన భారతదేశం లో ఉన్న ప్రధాన టూరిస్ట్, యాత్రికుల ప్రేదేశాలు అన్ని చూడవచ్చుని తెలిపారు. ఈ ప్రత్యక టూరిస్ట్ రైలు హైదరబాద్ నుండి బయలుదేరు తాయిని తెలిపారు.

ఈ యాత్రలకు రైలు ప్రయాణంతో పాటు, అవసరమైన చోట్ల బస్ ప్రయాణం, వసతి సదుపాయం, ఆహారం,గైడ్ సేవల తో యాత్ర ఉంటుందని, ప్రయాణీకులకు భీమ కూడా ఉంటుందని వివరించారు.

కావున ఆసక్తి గల అల్లూరి జిల్లా ప్రజలు, యాత్రికులు ఆన్లైన్ ద్వార www.irctctourism.com టికెట్లు బుక్ చేసుకోవచ్చని తెలిపారు. టూర్ ప్యాకేజి వివారాలు, యాత్ర ప్రారంభ తేదీలు, యాత్రా ప్రేదేశాల వివరాలకు పై వెబ్ సైట్ తో పాటు 040-27702407, 9701360701 సంప్రదించ వచ్చున్నారు.

## మాగ్నమ్ పిస్తా నూతన ప్రచారం ప్రారంభం

**విశాఖపట్నం , మే 15, మేజర్‌న్యూస్:** లగ్జరీ, అత్యుత్తమ బెల్జియన్ చాక్లెట్‌తో పర్యాయ పదంగా ఐకానిక్ ఐస్ క్రీం బ్రాండ్ మాగ్నమ్ మాగ్నమ్ పిస్తా నూతన ప్రచారాన్ని ప్రారంభి ంచింది. ఎనిమిది సంవ త్సరాల తరువాత తమ ఐస్ క్రీమ్‌లో కొత్త రుచిని ప్రవేశపెట్టిందని హుల్ ఐస్ క్రీం బిజినెస్ హెడ్ టోలోయ్ టాన్రిడాగ్లీ అన్నారు. కొత్త సమర్పణ మాగ్నమ్ దుబాయ్ చాక్లెట్ ధోరణి యొక్క క్రీమ్నెస్ సమతుల్యం చేస్తుందన్నారు. మాగ్నమ్ నూతన ప్రచారానికి ప్రముఖ నటి కరీనా కపూర్ ఖాన్ ప్రచారకర్తగా వ్యవహరిస్తారన్నారు. బెల్జియన్ చాక్లెట్ యొక్క మొట్టమొదటి సంతృప్తికరమైన పగుళ్లు నుండి పిస్తా యొక్క వెల్వెట్ రిచ్నెస్ వరకు, సహకారం లగ్జరీని పునర్నిర్వచించిందన్నారు. మాగ్నమ్ ఐస్ క్రీములను మాగ్నమ్ పిస్తా రిచ్, పిస్తా ఐస్ క్రీం మందపాటి బెల్జియన్ చాక్లెట్ కాల్చిన పిస్తాతో చుట్టబడి ఉందన్నారు. మాగ్నమ్ పిస్తచాక్లెట్ క్రాఫ్టింగ్ మరియు అధునాతన ఐస్ క్రీమ్ ఆధారాలలో మాగ్నమ్ ఎల్లప్పుడూ ప్రశంసించబడిందన్నారు.




భారతదేశంలో ప్రీమియం ఐస్ క్రీమ్ మార్కెట్ క్రమంగా పెరుగుతోందని, వినియోగదారులు తృప్తికరమైన మరియు ప్రత్యేకమైన అనుభవాలను కోరుకుంటారు. 2025 లో అద్భుతమైన లైనప్‌తో ఈ మార్కెట్‌ను నొక్కాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇది అతిపెద్ద-మాగ్నమ్ పిస్తాతో ప్రారంభమవుతుందన్నారు. మా పోర్ట్‌ఫోలియో విస్తరణతో, మా వినూత్న కొత్త ప్రయోగాల ద్వారా స్వచ్ఛమైన ఆనందం యొక్క క్షణాలను అందించడానికి మేము కట్టుబడి ఉన్నామని లోవ్ లింటాస్ ఎగ్జిక్యూటివ్ క్రియేటివ్ డైరెక్టర్ విశాల్ బాగడే తెలిపారు.

## ఆరోహన్ సోషల్ ఇన్నోవేషన్ అవార్డులు ఎడిషన్‌ను ప్రకటించిన ఇన్ఫోసిస్ ఫౌండేషన్

**విశాఖపట్నం , మే 15, మేజర్‌న్యూస్:** ఇన్ఫోసిస్ యొక్క దాతృత్వ సీఎస్ఆర్ విభాగం అయిన ఇన్ఫోసిస్ ఫౌండేషన్, దాని ఆరోహన్ సోషల్ ఇన్నోవేషన్ అవార్డుల నాల్గవ ఎడిషన్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. భారతదేశంలో సామాజిక ఆవిష్కరణలను పెంపొందించడానికి తన నిబద్ధతను కొనసాగిస్తూ, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ దేశవ్యాప్తంగా ఉన్న ఆవిష్కర్తలు మరియు సామాజిక వ్యవస్థాపకులను అవార్డులలో పాల్గొనమని ఆహ్వానిస్తోంది.

ఆరోహన్ సోషల్ ఇన్నోవేషన్ అవార్డ్స్ 2025, భారతదేశం అంతటా వెనుకబడిన వర్గాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపే సామర్థ్యాన్ని కలిగి ఉన్న ప్రత్యేకమైన సాంకేతికత ఆధారిత పరిష్కారాలను అభివృద్ధి చేసే వ్యక్తులు, బృందాలు, ఎన్జిఓ లు మరియు సామాజిక సంస్థలను గుర్తించి బహుమతులు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ప్రతి విజేతకు రూ. 50 లక్షల వరకు బహుమతిగా అందిస్తుంది, మొత్తం అవార్డుల విలువ రూ. 2 కోట్లు గా ఉంటుంది.

"ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వద్ద , వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి మరియు సమాజాలను ఉద్ధరించడానికి ఆవిష్కరణల శక్తిని మేము విశ్వసిస్తున్నాము. ఆరోహన్ సోషల్ ఇన్నోవేషన్ అవార్డుల ద్వారా, విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు పర్యావరణ పరిరక్షణలో ప్రభావవంతమైన పరిష్కారాలను తీసుకువచ్చే చేంజ్ మేకర్స్ ను గుర్తించి మద్దతు ఇవ్వడానికి మేము కట్టుబడి ఉన్నాము. భారతదేశ వ్యాప్తంగా సామాజిక ఆవిష్కర్తలు ముందుకు సాగడానికి, తమ ఆలోచనలను పంచుకోవడానికి మరియు స్పష్టమైన మార్పును తీసుకురావడానికి మేము ప్రోత్సహిస్తున్నాము. ఈ నాల్గవ ఎడిషన్‌తో, ప్రతి ఒక్కరికీ తదుపరి అవకాశాన్ని సృష్టించడానికి మానవ సామర్థ్యాన్ని విస్తరించాలనే మా లక్ష్యం మరింత ముందుకు తీసుకెళ్లాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము" అని ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ట్రస్టీ సుమిత్ విర్మాణి అన్నారు.

## 16న పశ్చిమ నియోజకవర్గం పునః రూపకల్పన ప్రతిపాదనలకై సమావేశం

### - జీవీఎంసీ 5వ జోనల్ కమిషనర్ బి.రాము.

**విశాఖపట్నం , మే 15, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ లో ఉన్న ఎనిమిది జోన్ల పరిధిలో పరిపాలనా సౌలభ్యం నేపథ్యంలో పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పునః రూపకల్పన చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయుటకు 16వ తేదీన సమావేశం నిర్వహించబడునని 5వ జోన్ జోనల్ కమిషనర్ బి.రాము గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం పరిధి పునః రూపకల్పనకై జ్ఞానపురం జోన్-5 కార్యాలయం లోని సమావేశ మందిరము నందు తే 16.05.2025 (శుక్రవారం) ఉ.గం. 11.00 గంటలకు 5వ జోనుకు సంబంధించి ప్రజా ప్రతినిధులు, నివాసిత సంక్షేమ సంఘాల ప్రతినిధులు, వివిధ రంగాలలో అనుభవజ్ఞులైన పౌరుల సూచనలు, సలహాలను స్వీకరించుటకై సమావేశాన్ని ఏర్పాటు చేయడమైనదని ఆయన తెలిపారు.